## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:124 | శనివారం నవంబర్ 29 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మన సుదర్శన చక్రం..

## శత్రువులను నాశనం చేస్తుంది: ఉడుపిలో ప్రధాని మోదీ





- నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని మోదీ అన్నారు.
- కర్ణాటకలోని ఉడుపిలో ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు.
- శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవని, అవి జాతీయ విధానాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు.
- 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే.
- మహిళల రక్షణపై కృష్ణుడి సందేశమే రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం.
- శాంతి కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత బోధిస్తుంది.

నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.
"గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుంది" అని మోదీ తెలిపారు.

### భారత్ వైపు అగ్రదేశాల చూపు

"గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. పేజి 2లో

## ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్..

## అల్-ఫలాకు డాక్టర్ షాహిన్



మిగతా 2లో

## 'బంగారం ధరలు నిర్ణయించే స్థాయికి భారత్'



దిల్లీ: ప్రపంచంలో అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ ఒకటి. పెద్ద మొత్తంలో బంగారం మన దేశంలో ఉన్నా.. దీని ధర నిర్ణయించే అధికారం మాత్రం లేదు. భవిష్యత్తులో మాత్రం ప్రపంచ గోల్డ్ మార్కెట్‌లో ధరలు నిర్ణయించే దేశంగా భారత్ ఎదగనుందని,

పేజి 2లో

## అమరావతి రెండోదశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం

విజయవాడ: అమరావతి పరిధిలో రెండో దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడు గ్రామాల పరిధిలో మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకుంఠపురం, పెదమద్దూరు, ఎంద్రాయి, కర్లపూడి, వడ్లమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల పరిధిలో సీఆర్డీఏ భూసమీకరణ చేపట్టనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు మంత్రి వర్గ సమావేశం జరిగింది. అజెండాలోని 26 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం



- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజద్యానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

పేజి 2లో

## రైతుల త్యాగం.. అమరావతి

- వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి
- విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్
- మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు

పేజి 2లో



# దేశం గర్వపడేలా

## అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం






- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం
- మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం
- గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని
- బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి
- వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం
- రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. పేజి 2లో

# విద్యార్థులకు కల్తీ ఆహారం..

## ఎంత మందిని జైలుకు పంపారు?: హరీశ్‌రావు

- విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులు ఏమయ్యాయి?
- రెండేళ్లుగా తన వద్దే ఉన్న విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎన్నిసార్లు సమీక్షలు చేశారు?
- విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారు?



హైదరాబాద్: అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. విద్యాశాఖపై ఇక నుంచి తానే సమీక్షలు చేస్తానని, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులేమయ్యాయని ప్రశ్నించారు. పేజి 2లో

## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

### ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం శుభపరిణామం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి



పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు.

పేజి 2లో

# సామాజిక విప్లవ కారుడు

**మహాత్మా జోతి బా పూలె 135వ వర్ధంతి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ నవంబర్ 28



మహబూబాబాద్ జిల్లా లో బీసీ జేఏసీ, ఆధ్వర్యంలో అన్ని బీసీ కులల ఐక్య వేదిక గా,ఈ కార్యక్రమం లో ముంజాల రాజేందర్ గౌడ్, నిర్వహణలో కొడుపుగంటి శ్రీధర్ అధ్యక్షతన,రజక సంఘం భవన్ లో నిమ్మల శ్రీనివాస్ రజక, దుగ్గి గోపాల్ రజక సహకారం తో , వేముల వెంకన్న,పద్మశాలి, మార్నెని వెంకన్న మున్నూరు కాపు,ఆదేశాల మేరకు ఆడక్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జోతి బా పూలె 135వ వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది

ఈ కార్యక్రమం లో పూలె చిత్ర పటానికి పూల మాల వేసి అన్ని కుల సంఘ నాయకులు నివాళ్లు అర్పించారు,

మహాత్మా జ్యోతి బా పూలె సమాజ సంస్కరణలు, మహిళ విద్య, దళిత హక్కులు, సమానత్వం, నీళ్లు, పునర్ వివాహాలు,అనేక సమాజం లో జరిగే రుగ్మా తలను రూపు మాపాడు,

బ్రాహ్మనుల మను వాద ఆధిపత్యం పైన యుద్ధం చేసి

బానిసత్వం, మూఢనమ్మకాల నుండి సమాజాన్ని విముక్తి చేసిన వ్యక్తి మహాత్మా పూలె,

1873 లో సత్య శోదక్ సంస్థ ను నెలకొల్పి బ్రాహ్మను లు లేకుండా వివాహాహాలు జరిపించారు,

ఈ కార్యక్రమం లో కుల సంఘ నాయకులు నిమ్మల శ్రీనివాస్,రజక, బొడ్డుపెల్లి ఉపేందర్ శాలివాహన,, దుగ్గి గోపాల్,రజక, మాదారబోయినా యాకన్నా యాదవ్, కొడుపుగంటి శ్రీధర్ రజక, లింగాల విరభద్రం గౌడ్, సూత్రపు రాజు యాదవ్, గండి వీరేందర్ గౌడ్, సట్ల ప్రభాకర్ రజక,రేఖ నవీన్ యాదవ్, దుగ్గి శేఖర్ రజక, చిన్నూరి వెంకన్న రజక,. సంధ వెంకన్న,మైదాం సాయినాధ్, పింద్రాల రాందాస్, వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశం

**సమావేశానికి అధ్యక్షురాలుగా అంబాల స్వరూప**

**ముఖ్య అతిథిగా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు**

ఎల్కతుర్తి నవంబర్ 28 (జనసముద్రం)





ఎల్కతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షురాలుగా అంబాల స్వరూప సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు హాజరు అయ్యారు.

అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తాఅన్నది. ఇది వెంటనే అమలు చేయాలి అని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. వైద్యం, విద్య అమలు చేయాలి అని ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 150 రోజుల పని కల్పిస్తానని అమలు చేయలేదు. తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే 50 రోజుల పని చేసిన ఉపాధి కూలీలకు 12000 ఇస్తానని ఇవ్వలేదు. కనుక వెంటనే అమలు చేయాలి అన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు లొకిని స్వరూప, మండల కమిటీ సభ్యులు అన్న రాజ్ కుమార్, ముద్రకోళ వెంకటేష్, గోళ్ళే రాధ, అంబాల రేణుక, జంగం శ్రీను, జంగం రమేష్, చీకటి లక్ష్మి, అంబాల అశోక్ తదితరులు పాలుగోన్నారు.

# రైతుల త్యాగం.. మరావతి

మొదటి పేజీ తరువాయి

దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఎపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్

# దేశం గర్వపడేలా

## అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం

మొదటి పేజీ తరువాయి



సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే...ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్,ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఫైనాన్షియల్

డిస్ట్రిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్ట్రక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. గోదావరి, కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి.పోలవరం నుంచి నల్లమల సాగర్ లింక్ ద్వారా నీళు తీసుకెళ్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలు వాడుకుని దేశసంపద పెంచేలా రాయలసీమకు నీళ్లు పారించాలని భావిస్తున్నాం అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దటంలో ఈ నీరు కీలకం అవుతుంది. ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. పూర్వోదయ ప్రాజెక్టు కింద ఉదారంగా నిధులు ఇస్తే రాయలసీమ, ఉత్తరాంధ్ర, మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. కేంద్ర సహకారం వల్ల చాలా వరకూ రాష్ట్రం రికవర్ అవుతోంది. నిలదొక్కుకుని దేశప్రగతికి, సంపదకు బ్యాక్ బోన్ గా ఏపీ నిలబడుతుందని హామీ ఇస్తున్నాను. కేంద్ర సహకారంతో అమరావతి అన్ స్టాపబుల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

మొదటి పేజీ తరువాయి

బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం.సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

మొదటి పేజీ తరువాయి

రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫ్లై÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత.బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷–లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

# మన సుదర్శన చక్రం..

## శత్రువులను నాశనం చేస్తుంది: ఉడుపిలో ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుంది” అని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం.

### మోదీ అర్జునుడు..

అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి (కిటికీ) నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. ‘భారత భాగ్య విధాత’ అనే బిరుదును ప్రదానం చేశారు.

# ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్..

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ పేలుడు కేసు లో జాతీయ దర్యాప్తు సంస్థ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్ ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్-ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. అల్-ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లనున్నారు. అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.

**బహుభార్యాత్వానికి పదేళ్ల జైలు**

ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాడన్నారు.

భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్-ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు.

# ‘బంగారం ధరలు నిర్ణయించే స్థాయికి భారత్’

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సొంత గనుల నుంచి వచ్చే బంగారం కీలక భూమిక పోషిస్తుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే దశాబ్ద కాలంలో దేశ బంగారు అవసరాలను సుమారు 20 శాతం సొంత గనులే తీర్చనున్నాయని అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జెమ్స్ అండ్ జ్యువెలరీ కాన్ఫరెన్స్‌లో పలువురు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో గోల్డ్ మైనింగ్ కీలక భూమిక పోషించబోతోందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా రీజనల్ సీఈఓ సచిన్ జైన్ అన్నారు. దేశీయంగా గనుల తవ్వకం వల్ల ఇండియన్ గోల్డ్‌కు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు, ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు కూడా వస్తాయని చెప్పారు. దేశంలో గణనీయమైన బంగారు గనులు లేకపోవడం, గోల్డ్ బ్యాంకింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రైస్ టేకర్‌గా ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం లండన్ ఏఎం, పీఎం బెంచ్‌మార్క్ ధరలను అనుసరిస్తున్నామని చెప్పారు. ఆర్‌బీఐ, బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులతో రానున్న రోజుల్లో మనమే ధరలు నిర్ణయించే స్థాయికి చేరుకుంటామని సచిన్ జైన్ ధీమా వ్యక్తంచేశారు. వచ్చే రెండు మూడేళ్లలో భారత్ ప్రపంచ జ్యువెలరీ హబ్‌గా ఎదగనుందని అభిప్రాయపడ్డారు.

**ఆరు త్రైమాసికాల గరిష్ఠానికి జీడీపీ.. క్యూ2లో 8.2%**

భారతీయుల దగ్గర సుమారు 25 వేల టన్నుల బంగారం ఉందని ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన నోవల్ జువెల్స్ సీఈఓ సందీప్ కోహ్లీ అన్నారు. ప్రభుత్వం వద్ద 800 టన్నుల బంగారం ఉందన్నారు. అదే స్విట్జర్లాండ్ ప్రభుత్వం వద్ద వెయ్యి టన్నులుంటే.. ప్రజల వద్ద 200 టన్నులు మాత్రమే ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్.. బంగారం ధరలను నిర్ణయించే స్థితిలో లేకపోవడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని కోహ్లీ అన్నారు. అయితే ఖరీదైన కారు, స్మార్ట్‌ఫోన్ కొనుగోలు విషయంలో లేని ఆందోళన.. బంగారం విషయంలో మాత్రం ఉంటోందన్నారు. ఆన్‌లైన్‌లో పోల్చుకునే సౌలభ్యం లేకపోవడమే కారణమని చెప్పారు.

బంగారం ధరలు నిర్ణయించడంలో ప్రపంచ స్థాయికి ఎదగాలంటే సోర్సింగ్, మార్కెటింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత అవసరమని ఎంఎంటీసీ పీఏఎంపీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సమిత్ గుహ అన్నారు. బీఐఎస్ అందిస్తున్న హాల్‌మార్కింగ్‌ను కొనియాడుతూనే మరింత మెరుగైన విధానాలు అవసరమని అభిప్రాయపడ్డారు. 2012-13 ఆర్‌బీఐ విధించిన నిబంధన వల్ల 24 క్యారెట్ బులియన్ ఎగుమతిపై నిషేధం ఎదుర్కొంటున్నామని చెప్పారు. గ్లోబల్ ఎక్స్ఛేంజీలో భారతీయ బులియన్ సరఫరా చేయాలంటే ఈ నిబంధనపై ఒకసారి పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులకు కల్తీ ఆహారం..

## ఎంత మందిని జైలుకు పంపారు?: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

రెండేళ్లుగా తన వద్దే ఉన్న విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎన్ని సార్లు సమీక్షలు చేశారు? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలకు విలువ లేదు, ఆచరణకు దిక్కులేదని విమర్శించారు. బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులు.. పురుగులన్నం వద్దని రోడ్లెక్కి నిలదీస్తుంటే ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రిగా.. సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. స్కీమ్‌లు లేవు గానీ.. ఎందులో చూసినా స్కామ్‌లేనని హరీశ్ రావు మండిపడ్డారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేటి విద్యార్థుల శాస్త్రీయ దృక్పదమే రేపటి భవిష్యత్తు కు పునాది కాగలదు... జిల్లా విద్యాశాఖ అధికారి, దక్షిణామూర్తి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28**

మహబూబాబాద్ జిల్లా లో
స్థానిక ఆర్ సి కన్వెన్షన్ సెంటర్ లో మహబూబాబాద్ జిల్లా స్థాయి చెకిముకి సైన్స్ సంబురాలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు సాహితి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేటి పరిస్థితుల్లో అందరూ బిజీబిజీగా గడుపుతున్నారని, నేర్చుకున్న అంశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి దృక్పథమే ముఖ్యమని, జనవిజ్ఞాన వేదిక వంటి వేదికలు ప్రయత్నించడం శుభపరిణామమని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వృద్ధి చెందాలని కోరారు. అనంతరం జిల్లా స్థాయి చెకిముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ, డాక్టర్ అనిల్ గుప్త, డాక్టర్ వెంకట్రాములు మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృత స్థాయిలో తీసుకొస్తున్నామని, సమయాన్ని, డబ్బును విద్యార్థుల కోసం విశేషంగా ఖర్చు చేస్తూ,



జనవిజ్ఞాన నాయకులు శ్రమిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వృద్ధి చెందాలని కోరారు. ప్రధాన వక్తగా, హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మరిపెడ ప్రిన్సిపాల్ టి జీవన్ కుమార్ తల్లిదండ్రులతో, గైడ్ టీచర్స్ తో ఇంటరాక్టివ్ కార్యక్రమం నిర్వహించారు. జీవితం అంటే చావు పుట్టుకల మధ్య ప్రయాణమని, ఆ అనుభవమే జీవితమని, ఎలా తీసుకోవాలనేది వ్యక్తి నిర్ణయించుకోవాలని, తెలియని స్థితి నుంచి తెలుసుకొనే స్థితిలోకి తీసుకరావడమే శాస్త్రీయ దృక్పధమని, ఆ ఆలోచన నుంచి వచ్చిన అంశమే శాస్త్రమని, అది సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించుకొనే ప్రయత్నం జనవిజ్ఞాన వేదిక చేస్తుందని, చెకిముఖి సైన్స్ సంబురాలు అందులో ఒక అంశమని, సైన్స్ ను సూడో సైన్స్ గా ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సైన్స్ అండ్ టెక్నాలజీ" మీద ఏకశిలా ఏంజిల్స్, మహబూబాబాద్ విద్యార్థులు వేసిన స్కిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, తెలంగాణ రాష్ట్ర జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక శాఖ కన్వీనర్ లింగంపల్లి దయానంద్, రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఉమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్, కోశాధికారి ఇమ్మడి సునీత, చెకిముఖి కన్వీనర్ సురేష్, సీనియర్ నాయకులు మైస నాగయ్య, వెంకట్రామ నర్సయ్య, ప్రసాద్ రావు, సాధ్విమని, ఉప్పల శ్రీనివాసులు, సాంబయ్య, యాకయ్య,యాకన్న , సుందర్, సలీం, సుభాన్, నవీన్, రాం మోహన్, రామచంద్రయ్య, రవి, నరేందర్ రెడ్డి, బండారి నరేందర్, ముగ్గురు సునితలు, గాయత్రి జక్కి నాగేశ్వరరావు, భూక్యా నగేష్, రాజేశ్వరరావు, మోహన కృష్ణ, ఓం ప్రకాష్ గైడ్ టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28**

మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) మహబూబాబాద్ లో జరుగుచున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా తరగతులలో పాల్గొన్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు బ్రతిమిలాడితేనో, లాబీయింగ్ చేస్తేనో పరిష్కరించబడవని ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని దానికి నిదర్శనం గతంలో ఉద్యోగ,ఉపాధ్యాయ ఉద్యమకారులు చేసిన త్యాగాల వల్లనే సమస్యలు పరిష్కరించ బడినవని కనుక నేటితరం ఉద్యమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న



విద్యార్థుల, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన పండిట్ పీఇటిల అప్గ్రేడేషన్, సి ఆర్ టి లకు మినిమం టైమ్స్ స్కేల్, ఉద్యోగ ఉపాధ్యాయుల నియామకం,విద్యార్థుల కు సరైన పోషకాహారం అందించడం అనే ప్రధాన సమస్యల పరిష్కారం కోసం మూడంచెల పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మొదటి దశ కార్యక్రమం ఈ నెల 12 మరియు 13 తేదీలలో రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ పాఠశాలల వద్ద మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాలు జరిపినదని ఎన్నికల కోడ్ దృష్ట్యా ఈనెల26 న ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం వద్ద డిసెంబర్ 12న రాష్ట్ర కమిషనరేట్ వద్ద జరుప తలపెట్టిన కార్యక్రమాలను వాయిదా వేసింది అని తిరిగి అట్టి కార్యక్రమాల వివరాలు తెలిపిన సందర్భంలో మీరంతా అట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం. బిక్షపతి మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్. బాలాజీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తింపు ప్రక్రియ పూర్తి ప్రజల నుండి అభ్యంతరాలు కోరుట

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్.28**

మహబూబాబాద్, జిల్లా
భారత ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలు తేది: 01-02-2024 అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం - 2013 ప్రకారం జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ మహబూబాబాద్ జిల్లా స్థాయి మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీలను మరియు డివిజన్ స్థాయి సర్వే కమిటీలను ఏర్పాటు చేయనైనది, అట్టి సర్వే కమిటీల ద్వారా మహబూబాబాద్ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ పరిశీలన చేపట్టడం జరిగింది అందులో భాగంగా ప్రతి (గామ పంచాయతీ మరియు మున్సిపాలిటీల యొక్క నోటీస్ బోర్డుపై మరియు అన్ని కార్యాలయ నోటీసు బోర్డులపై మాన్యువల్ స్కావెంజర్



గుర్తింపు సంబంధించిన ప్రకటన ఉంచనైనది మరియు మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తించినచో తేదీ.04.11.2025 లోపు సంబంధిత కార్యాలయమునకు తెలియజేయాల్సిందిగా తెలియజేయునైనది, కానీ మ్యానువల్ స్కావెంజర్స్ ఉన్నట్లు నమోదు కాలేదు మరియు మహబూబాబాద్ జిల్లాలోని అన్ని (గామ పంచాయతీ ల పరిధిలోని, మరియు (5) మునిసిపాలిటిలలో మాన్యువల్ స్కావెంజర్స్ ఎవరు లేరని సంబందిత సర్వే టీం ల నివేదిక ద్వారా తెలియవచ్చింది. ఇట్టి విషయములో ఇంకనూ తెలియజేయునది, ఏమనగా మాన్యువల్ స్కావెంజర్స్ ఏ (గామములో మరియు మునిసిపాలిటీలలోనైనా ఉన్నట్లు ఎవరైన గుర్తించిన యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్-17 (2వ అంతస్తు) ఐ డి ఓ సి మహబూబాబాద్ నందు తెలుపగలరు. గడువు ముగిసిన తేదీలోపు ఎలాంటి అభ్యంతరాలు నమోదు కానిచో మహబూబాబాద్ జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ (ఫ్రీ (మాన్యువల్ స్కావెంజర్స్ ఫ్రీ) గా ప్రకటించబడునని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**జగిత్యాల నవంబర్ 28 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (శత) రియాద్ వారి ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని



అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్టివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో వారికి రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ వారికి అందించడంలో,ఇండియన్ ఎంబసీ వారితో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ వారి కృషి అభినందనీయమని అన్నారు. మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందని అన్నారు.

# రాచమల్ల శృతి రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

**మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యార్థిని**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28**




మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రములోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రాచమల్ల శృతి రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హనుమకొండ జేఎన్ఎస్ లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఛాంపియన్ షిప్ లో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాచమల్ల శృతి ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఈనెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దిన పీడీ బి.శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయుడు వీరారెడ్డి ఎంపికైన విద్యార్థిని రాచమల్ల శృతిని ఉపాధ్యాయ బృందం, నర్సింహులపేట మండలం జయపురం గ్రామస్తులు అభినందించారు.

# మాజీ నక్సలైట్ దలకమండర్ బల్లెపు నరసయ్య ఆలియాస్ సిద్ధన్న హత్య

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 28)**




రాజన్న సిరిసిల్ల జిల్లా గండి లచ్చపేట్ గ్రామం, తంగళ్ళపల్లి మండలానికి చెందిన బల్లెపు నరసయ్య అలియాస్ సిద్దయ్య అలియాస్ బాపురెడ్డి ని హత్య చేసిన ఘటనపై కేసు నమోదు చేయబడింది. మృతుడు గతంలో పీపుల్స్ వార్ దళంలో పనిచేసినారు.మృతుడిని తన యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూ కోసం రావాలని జగిత్యాల నివాసి జక్కుల సంతోష్ పిలవడంతో, ఆయన ఇంటి నుండి బయలుదేరినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. తర్వాత అగ్రహారం సమీపంలోని గుట్టల వద్ద రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు గుర్తించారు.ఈ హత్య ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు వ్యక్తం చేసిన అనుమానాల నేపథ్యంలో జక్కుల సంతోష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు..

# జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 28 )**

గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు(శుక్రవారం) ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# ఇల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కోట.మరియమ్మ

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

మధిర మండలం ఇల్లూరు గ్రామంలో స్థానిక ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా లికోట.అంజయ్య గారి భార్య కోట.మరియమ్మ గారిని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లుభట్టి విక్రమార్కగారి మరియు ఇల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీస్సులతో రేపు ఉదయం నామినేషన్ దాఖలు చెయ్యనున్నారు..



# ఇంటర్నేషనల్ టెక్నాలజీ సమ్మిట్ 2025 - తొలి రోజు విజయవంతం

**●అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహణ**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.28)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–హైదరాబాద్,తెలంగాణ "కన్స్ట్రక్షన్ కెమికల్స్ మరియు అడ్వాన్స్డ్ మెటీరియల్స్" పై జరుగుతున్న అంతర్జాతీయ టెక్నాలజీ సమ్మిట్ 2025 తొలి రోజు అనురాగ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది.ఈ సమ్మిట్‌ను సివిల్ ఇంజినీరింగ్ విభాగం,రెహాబ్ టెక్నాలజీస్ సహకారంతో నవంబర్ 28,29 తేదీలలో హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నారు.దేశీయ,అంతర్జాతీయ నిపుణులు,పరిశ్రమ ప్రతినిధులు,పరిశోధకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఈఐ తెలంగాణ స్టేట్ సెంటర్ ఛైర్మన్ ప్రొఫెసర్ రమణ నాయిక్ బెనోథు పాల్గొని,నిర్మాణాల్లో ఉన్నత నాణ్యత మరియు దీర్ఘాయుష్మ సాధనలో కన్స్ట్రక్షన్ కెమికల్స్ వినియోగం కీలకమని పేర్కొన్నారు.అతిథి గౌరవంగా రాజీవ్ సింగ్ బిస్ట్,టెక్నికల్ మార్కెటింగ్ హెడ్ టిఎంటి పాల్గొని,ఆధునిక నిర్మాణ సాంకేతికాల అవసరాన్ని వివరించారు.ప్రత్యేక అతిథులుగా ప్రొఫెసర్ వి.విజయకుమార్,డీన్



స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు ప్రొఫెసర్ ఎం.ముత్తారెడ్డి,డీన్ ఎగ్జామినేషన్స్ పాల్గొని విద్యార్థులకు పరిశ్రమతో అనుసంధానం పెంచుకోవాలని సూచించారు.సమ్మిట్ ప్రోగ్రామ్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ పల్లవి బద్రీ,ఈ సమ్మిట్ లక్ష్యాన్ని వివరించుతూ,కన్సల్టెన్సీ,ట్రైనింగ్,మెటీరియల్స్ టెస్టింగ్ వంటి నిర్మాణ రంగానికి అవసరమైన సేవలు మరియు పరిశోధనల విస్తరణ కోసం ఈ వేదికను రూపొందించామని చెప్పారు.రెహాబ్ టెక్నాలజీస్ సీఈవో డాక్టర్ పి.శ్రీనివాస రెడ్డి,పురాతన మరియు కీలక నిర్మాణాల సంరక్షణకు ఆధునిక మరమ్మత్తు విధానాలు అవసరమని తెలిపారు.ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఎగ్జిబిషన్‌లో నూతన నిర్మాణ పదార్థాలు,సాంకేతిక పరిజ్ఞానం ప్రదర్శించబడగా



మంచి స్పందన లభించింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేసిన కన్వీనర్లలో ప్రొఫెసర్ డా.కె.ఆర్.సి.రెడ్డి,అసోసియేట్ ప్రొఫెసర్ డా.బి.నరేందర్ (సివిల్ ఇంజినీరింగ్ విభాగం) ముఖ్య పాత్ర పోషించారు.ఈ సమ్మిట్ స్పాన్సర్లుగా టిఎంటి,మాంటిస్,మ్యాట్రిక్స్ టెక్ మరియు బిర్లా వైట్ వాల్ కేర్ వంటి ప్రముఖ నిర్మాణ పరిశ్రమ సంస్థలు ముందుకు రావడంతో ఈ కార్యక్రమం మరింత స్థాయిలో విజయవంతమైంది.అనురాగ్ విశ్వవిద్యాలయం భవిష్యత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం పరిశ్రమ,అకాడెమియా అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ,పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది.ఈ సమ్మిట్ నిర్మాణ రంగంలో నూతన పరిజ్ఞానం,అనుభవ పంచుకునే అద్భుత వేదికగా నిలిచింది.

# గొల్లపెల్లి సర్పంచ్ బరిలో పెంజర్ల శ్రీశైలం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 28)**



గొల్లపల్లి గ్రామ ప్రజలు అక్కలు అన్నలు తమ్ముళ్లు యూత్ సభ్యులు పెద్దలకు అందరూ కలిసి ఏకగ్రీవంగా గాని ఓట్లు వేసి కానీ సర్పంచ్ గా గెలిపించండి

గొల్లపల్లి గ్రామ ప్రజల కోసం గ్రామ పంచాయతీ మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు తన సొంతగా 25 లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి వీరలంగా ఇవ్వడం జరుగుతుంది

1. బట్టిలా గడ్డకు వెళ్లే దారిలో వాగు ఉండటంవల్ల వర్షాలు కొట్టినప్పుడు రైతులకు ఇబ్బంది అవుతుంది కావున వాగుపై తన సొంత ఖర్చులతో బ్రిడ్జి నిర్మాణం చేస్తా
2. గొల్లపల్లి గ్రామంలో ఇంతవరకు గ్రంథాలయం లేకపోవడంతో చదువుకునే వారికి ఇబ్బంది జరుగుతుంది తన సొంత ఖర్చులతో గ్రంథాలయం నిర్మిస్తా
3. ఎస్సీ కాలనీలో వర్షం పడ్డప్పుడల్లా చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి డ్రైనేజ్ రాతి కట్టడంతో డ్రైనేజ్ పూర్తి చేయడం జరుగుతుంది
4. గొల్లపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నాము సబ్ స్టేషన్ కూడా నిర్మించే ఏర్పాటు చేస్తాను కావున గ్రామ ప్రజలు నాకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించండి అని కోరుచున్నాను మీ

పెంజర్ల శ్రీశైలం

# ఆలయాల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తి లేదు

**●కొమ్మిడి శోభ దామోదర్ రెడ్డి**

**●ప్రతాప్ సింగారంలో ఘటన**

**●భారీగా మోహరించిన పోలీసులు**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.28)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–ఆలయాల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బిజెపి సీనియర్ నాయకురాలు కొమ్మిడి శోభ దామోదర్ రెడ్డి అన్నారు.ఆలయం కూల్చడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.కొమ్మిడి శోభ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.కావాలని కుట్రపూరితంగా కొంతమంది ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించకుండా రెవెన్యూ అధికారులు ఆలయాన్ని కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.పోచారం మున్సిపాలిటీ ప్రతాపసింగారంలో ఉద్రిక్తత వాతావరణం



నెలకొంది.గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.ప్రతాప్ సింగారం గ్రామ పరిధి ప్రభుత్వ స్థలంలో 12 సంవత్సరాల క్రితం నిర్మించిన కంఠ మల్లేశ్వర ఆలయంలో గౌడ కులస్తులు నిత్యం ఇక్కడ పూజలు నిర్వహిస్తారు.కొంతమంది గిట్టని వ్యక్తులు ప్రభుత్వ భూమిలో గుడి నిర్మించారని అధికారులకు ఫిర్యాదు చేయడంతో జేసీబీతో వచ్చి కూల్చి వేశారని ఆందోళనకు దిగారు.ఆలయ నిర్మాణం కోసం



గ్రామంలోని సర్వే నెంబర్ 378/71లో 5 గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చే వరకు నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు స్వామిగౌడ్,సత్తయ్యగౌడ్,శ్రీనివాస్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బద్దం కుమార్,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావ్ పూలే శ్రీ వర్ధంతి

**28 నవంబర్ జనసముద్రం న్యూస్ సికింద్రాబాద్ రాణిగంజ్ డిపోలో**



సభా కార్యక్రమాలు జరిగాయి ఇందులో డిఎం ఏ శ్రీధర్ గారు, జ్యోతిరావు పూలే ఫోటోను మాలతో అలంకరించారు ,అదేవిధంగా అంబేద్కర్ ఫోటోకు మాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల సురేష్,
మహమ్మద్ రషీద్, ఎం శ్రీనివాస్, సీఎం కృష్ణ, రామ్ చందర్, ఏడిసి మల్లయ్య, ఇతరులు పాల్గొనడం జరిగింది

# వీరమల్ల సరోజన తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

**●శుద్ధి చేసిన తాగునీటి సరఫరా**

**●ఎల్ఇడి వీధిదీపాల ఏర్పాటు**

**●పల్లె ప్రగతి కార్యక్రమాల బలోపేతం**

**●స్వచ్ఛ గ్రామం హరిత గ్రామంలో విస్తృత చెట్ల నాటడం**

**●అనే అంశాలను శ్రద్ధగా అమలు**

**ఎల్కతుర్తి నవంబర్ 28(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పదవికి వీరమల్ల సరోజన శుక్రవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె గ్రామ అభివృద్ధిపట్ల తనకున్న దృఢ సంకల్పాన్ని స్పష్టం చేశారు.సరోజన మాట్లాడుతూ..

గ్రామంలో నూతన లైబ్రరీ నిర్మాణం, సీసీ రోడ్ల



విస్తరణ, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల పెంపు వంటి పలు ప్రాధాన్య అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన అమలు చేస్తామని తెలిపారు.

తిమ్మాపూర్‌ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న సరోజన, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని హామీ ఇచ్చారు.అలాగే శుద్ధి చేసిన తాగునీటి సరఫరా

ఎల్ఇడి వీధిదీపాల ఏర్పాటు

పల్లె ప్రగతి కార్యక్రమాల బలోపేతం స్వచ్ఛ గ్రామం హరిత గ్రామం లక్ష్యాలతో విస్తృత చెట్ల నాటడం అనే అంశాలను శ్రద్ధగా అమలు చేస్తామని తెలిపారు.

గ్రామ యువత కోసం క్రీడా సదుపాయాలు, మహిళల కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వృద్ధులు మరియు వికలాంగుల కోసం ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపడతామని కూడా వెల్లడించారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారం ఉంటుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన సరోజన, తిమ్మాపూర్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సత్ఫలితాలు సాధిస్తానని నమ్మకం వ్యక్తం చేశారు.

# "సామాజిక తాత్విక ఉద్యమకారుడు పూలే కు ఘన నివాళి"

**ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 28**

మహబూబాబాద్ లో కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో సామాజిక తాత్విక మూలపురుషుడు మహనీయుడు జ్యోతిబాపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు .సమాజంలోని అసమానతలు ప్రశ్నించి , అనేక పాఠశాలలను ఏర్పాటు చేసి విద్య అనే ఆయుధాన్ని అందించిన మహనీయులు జ్యోతిబాపూలే అని, ఆయన మరణించి 137 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన ఆశయాలు ఇంకా సజీవంగా ఒడిసి పట్టుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సహచరి సావిత్రిబాయితో అనేక మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళలకు విద్య అవసరాన్ని తెలియజేసి ,సమాజంలో ఉన్న స్త్రీ పురుష సమానత్వలను, సతి అనే దురాచారాన్ని రూపుమాపడానికి ఆయన ప్రయత్నం చేశాడని బాలికలుగా మీరు చదువుతున్నారంటే వారి కృషి వల్లనే అని తెలిపారు. . వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది భాగ్యలక్ష్మి ,శ్రవణ్ కుమార్, లక్ష్మి, బుదమ రవి, పూర్ణిమ, సత్యనారాయణ, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైన రాజయ్య గౌడ్ కుటుంబానికి వల్బాపూర్ గ్రామస్తుల అండ

**●మానవత్వం మరోసారి వెలుగుచూసిన ఉదాహరణ**

**●గ్రామస్థులు 21,865 రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**ఎల్కతుర్తి నవంబర్ 28 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న దురదృష్టకర అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన చిర్ర రాజయ్య గౌడ్ కుటుంబం పూర్తిగా నిరాశ్రయులైంది. అగ్నిప్రమాదం కారణంగా చిన్నపాటి ఇల్లు, గృహోపకరణాలు, దినసరి వాడుక సామగ్రి అంతా పూర్తిగా కాలిపోయి భారీ నష్టం జరిగింది. కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిన నేపథ్యంలో గ్రామస్తులు మనసు విప్పి ముందుకు వచ్చారు.గ్రామ పెద్దలు, యువత, స్థానికులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ. 21,865 ను రాజయ్య గౌడ్



కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..

ఇలాంటి ప్రమాదాలు ఎవరికి వచ్చినా గ్రామం మొత్తంగా అండగా ఉండాలి. రాజయ్య గౌడ్ కుటుంబం తిరిగి నిలబడేందుకు మనం ఇచ్చే చిన్న సహాయమే అయినప్పటికీ, ఇది ఆ కుటుంబానికి ఎంతో అవసరమైన సమయంలో పెద్ద ఊరటగా ఉంటుంది అని భావోద్వేగంతో పేర్కొన్నారు.

సహాయాన్ని అందజేసే కార్యక్రమంలో గ్రామ యువత, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

రాజయ్య గౌడ్ కుటుంబం సహాయం అందించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహాయం తాము ఎదుర్కొంటున్న కష్ట పరిస్థితుల్లో ఓ పెద్ద మద్దతుగా నిలిచిందని తెలిపారు. గ్రామస్థుల పరస్పర సహకారం, మానవత్వం మరోసారి వెలుగుచూసిన ఉదాహరణగా ఈ సంఘటన నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తనుగుల లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్28**



రోడ్డు పక్కన మూట కట్టిపడేసి మృతదేహం లభ్యమైన ఘటన జమ్మికుంట మండలంలో చోటుచేసుకుంది.

స్థానికుల ప్రకారం.. జమ్మికుంట మండలం తనుగుల – శంభునిపల్లి గ్రామాల మధ్యలో పరిమళ కాలనీ దగ్గర రోడ్డు పక్కన పత్తి చెనులో రగ్గు బ్యాంక్లెట్ లో మూట కట్టి ఉండగా దుర్వాసన వస్తుందని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న జమ్మికుంట పోలీసులు మృతదేహం పై గాయాల ఆనవాళ్లు ఉన్నాయని హత్యచేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతిని వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని తెలిపారు.

# నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి ,

**•మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28:
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను నిర్ణీత గడువులోగా మాత్రమే స్వీకరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట, రెబ్బెనపల్లి, చెల్కగూడ గ్రామాలకు కొర్విచెల్మ గ్రామపంచాయతీ, నెల్కివెంకటాపూర్, వందూర్ గూడ, చింతపల్లి, తానిమడుగు గ్రామాలకు నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీ, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలకు ద్వారక గ్రామపంచాయతీ, మ్యాదరిపేట, మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి గ్రామాలకు మ్యాదరిపేట గ్రామపంచాయతీ, దండేపల్లి, కర్ణపేట, నర్సాపూర్ గ్రామాలకు దండేపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీన సాయంత్రం 5 గంటల లోగా నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు





నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం వివరాలను సేకరించి ట్యాబ్ లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి ,

**•మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28: తెలంగాణ రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 2వ విడత, 3వ విడత రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే





అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం మొదటి విడత నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ పోరాటాల ద్వారా కార్మికులు హెల్పర్ బోర్డు సాధించుకోవడం జరిగింది దాన్ని నిర్వీర్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూడటం సరైనది కాదని దీని ప్రభావం రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక ఎన్నికలపై ఉంటదని కావున తక్షణమే జీవో నెంబర్ 12 సవరించాలని టి ఎన్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శీతల రోషపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

జనసముద్రం న్యూస్ నవంబర్ 29 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి
హుజూర్నగర్లో చలో కలెక్టరేట్ ప్రోగ్రామ్ బయలుదేరి నిర్మాణ కార్మికులతో ( ఐక్య కార్మిక సంఘాలు పిలుపుసందర్భంగా) కార్మికుల ఉద్దేశించి శీతల రోషపతి మాట్లాడుతూ హెల్పర్ బోర్డు ద్వారా లక్షలాదిమంది లబ్ధి పొందుతున్నారని సహజ మరణానికి రెండు లక్షల నుంచి 5 లక్షల పెంచాలని ప్రమాదవశాత్తును చనిపోయిన వారికి 6 లక్షల నుంచి 10 లక్షల పెంచాలని హెల్పర్ బోట్స్ లో సభ్యుల పిల్లలు మ్యారేజ్కి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరిగే ప్రోగ్రామ్ విజయవంతం చేయాలని కోరారు

అలాగే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ దక్షిణ రద్దు చేయాలని కోరారు
హుజూర్నగర్ లో కొత్త ప్రభుత్వం రెండు సంవత్సరాల కావస్తున్న పరికల రామస్వామిగుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లని అర్హులైన కార్మికులు పంచాలని ఇంకా నాన్చటం మంచిది కాదని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకన్న లక్ష్మి రాము రెడ్డి పద్మ అజార్ తదితరులు పాల్గొన్నారు



# గురుకుల పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి (నవంబర్.28)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు శుక్రవారం నాడు 204 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# పట్టణం లో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

జగిత్యాల నవంబర్ 28 జన సముద్రం జిల్లా ప్రతినిధి
జగిత్యాల పట్టణంలోని చేపట్టిన పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలో



పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, వివిధ కారణాలతో నిలిచిపోయిన పనుల విషయంలో టెండర్ రద్దు చేసి,ఇతర ప్రాంతాల్లో అట్టి నిధులు కేటాయించాలని,ప్రాధాన్యత ను బట్టి నూతన అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డిఈ ఆనంద్, వరుణ్,ఏఈ లు అనిల్,లక్ష్మి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల లో ఆకస్మిక తనిఖీ




జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్ 28
జిల్లెల్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే
గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు
తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఎస్పీ వెంట సి.ఐ మొగిలి చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# ఇసుక ర్యాంప్ వద్ద ఉద్రిక్తత

జన సముద్రం న్యూస్ వెంకటాపురం, నవంబర్ 28:
వెంకటాపురం మండలంలోని మోర్రవాణిగూడెం (అబ్బాయిగూడెం)లోని ఇసుక ర్యాంప్ వద్ద శుక్రవారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇసుక ర్యాంప్ వద్ద ఇద్దరి మధ్య తలెత్తిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చి ఘర్షణలకు దారి తీసింది. స్థానికుల సమాచారం



ప్రకారం ఒక వ్యక్తిని చెప్పుతో కొట్టిన ఘటనపై ఇరువర్గాల మధ్య మాటామాటా కొనసాగి పరిస్థితి ఉద్రిక్తమైంది. ఈ సందర్భంగా ఒక మహిళపై దాడి జరిగినట్టు తెలుస్తోంది. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఘర్షణకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని వెంకటాపురం పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దెండుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా సీ పీ ఐ పార్టీ మద్దతు తో నామినేషన్ దాఖలు చేసిన పగిడిపల్లి శ్రీనివాస రావు

**పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మల్లు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 28,

దెండుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నూతనం గా నిర్మించిన అయితం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ భవనం నుండి మేళ తాళాలు డప్పుల వాయిద్యాలు, బతుకమ్మ, బోనాలజాతర, కోలాట నృత్య కళాకారుల భారీ బైక్ ర్యాలీ నడుమ ధూం ధాం చప్పుళ్ళ తో కాంగ్రెస్ నాయకులు, పెద్దలు మరియు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాస రావు అధికారులు సమక్షంలో ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు

ఈ భారీ ర్యాలీ లో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మల్లు మాట్లాడుతూ దెండుకూరు అంటేనే అభివృద్ధి అని ఈ సారి సర్పంచ్ నామినేషన్ కార్యక్రమాలలో మొట్ట మొదటి సారి గా దెండుకూరు వచ్చానని గ్రామానికి





మరియు కాంగ్రెస్ గెలుపు కు ఇది శుభ సంకేతం అని సూచించారు

రెండు దఫాలు గా నేను మాజీ సర్పంచ్ కోట విజయశాంతి గారి బుట్ట గుర్తు పై ఓటు అభ్యర్థించటానికి ఈ గ్రామంలో బుట్ట పట్టుకుని ప్రచారం చేశానని ఆ పిదప కూడా రెండవసారి ఉంగరం గుర్తు పై ఓటు అభ్యర్థించటానికి ఇదే ఊరు వచ్చానని కోట విజయశాంతి గెలుపు నాకు ఆనందాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు

అదే విధంగా ఇప్పుడు దెండుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా పగిడిపల్లి శ్రీనివాస రావు పోటీ చేస్తున్నాడు శ్రీనివాస రావు గెలుపు కు కాంగ్రెస్ పార్టీ పెద్దల నాయకులు కార్యకర్తల ను కృషి చేయాలని దెండుకూరు గ్రామం లో ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా ప్రతీ ఒక్కరూ పగిడిపల్లి శ్రీనివాస రావు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ ఈ గ్రామం అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం ఊరికి కావలసిన విద్యా వైద్య వసతి సౌకర్యాలు కల్పిస్తామని పార్టీ కి గ్రామానికి అండగా ఉంటానని వ్యక్తిగతంగానూ వ్యవస్థ పరంగా మీకు అన్నివేళలా మీకు అందుబాటులో ఉంటానని అభయమిచ్చారు పగిడిపల్లి శ్రీనివాస రావు కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు

దెండుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాస రావు నామినేషన్ కు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలి:

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్: జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్
నవంబర్ 28



మహబూబాబాద్ జిల్లా లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు తెలిపారు.

శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని మండలాల ఎం.పి.డి.ఓ లు, తహసిల్దార్ లతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు మూడు దశలలో నిర్వహించడం జరుగుతుందని,

మొదటి విడతలో గూడూరు,ఇనుగుర్తి,కేసముద్రం,మహబూబాబాద్, నెల్లికుదురు (5)మండలాలలోని 155 గ్రామపంచాయతీలకు 1338 వార్డు లకు నేటి (ఈ నెల 27 తేదీ) నుండి నామినేషన్ ల స్వీకరిస్తున్నట్లు , తేదీ. 11.12.2025 గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

2.9.2025 ఫోటో ఎలాక్టోరల్ రోల్ ప్రకారం జిల్లాలోని 18 మండలాల్లో మొత్తం 5,56,780 మంది ఓటర్లు ఉండగా 273692 పురుషులు, 283064 మహిళలు, 24 ట్రాన్స్జెండార్స్ ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కగా అమలయ్యేలా నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. 4932 బ్యాలెట్ బాక్స్ లను అందుబాటులో వుంచినట్లు అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ మెటీరియల్ కిట్లుపంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు 1818 పి ఓ లు,2580 ఓ పి ఓ లను నియమించినట్లు తెలిపారు.

మొదటి,రెండవ,మూడవ విడతలలో, పోలింగ్ జరిగే పోలింగ్ స్టేషన్ల లో సమస్యాత్మకమైన గ్రామ పంచాయతీ ల్లోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో అబ్జార్వర్లను నియమిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి మండలంలో క్లస్టర్ లను ఏర్పాటు చేశామని నామినేషన్ దాఖలాలు చేసే అభ్యర్థులు వారి క్లస్టర్ లో సూచించిన గ్రామపంచాయతీలలో నామినేషన్ సమర్పించవచ్చని పేర్కొన్నారు.

ఓటింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ ద్వారా రికార్డ్ చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులను కూడా సిద్ధం చేశామని , సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు 5 వేల జనాభా కు పైగా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి 2 లక్షల 50 వేల రూపాయల వరకు వార్డ్ సభ్యులకు 50 వేల రూపాయలు, 5వేల జనాభా తక్కువగా ఉన్న గ్రామాలలో ఒక లక్ష 50 వేల రూపాయలు వార్డ్ సభ్యులు 30 వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. 24 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, జిల్లా సరిహద్దుల్లో (07) ఎస్ఎస్టి బృందాలను నియమించినట్లుతెలిపారు.

ఎన్నికల అభ్యర్థులకు ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో , స్థానిక ఎంపీడీవో కార్యాలయాలలో హెల్ప్ లైన్ డెస్క్ లను ఏర్పాటు చేశామని వీటి ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఎన్నికల నోడల్ అధికారులు జెడ్పిసిఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి తొర్రూరు గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, పిడి హౌసింగ్ హనుమానాయక్, డివిజనల్ పంచాయతీ అధికారులు స్వరూప, పుల్లారావు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించండి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకొని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి లో బిజెపి రూరల్ అర్బన్ పార్టీ అధ్యక్షులు మొగిలి మహేష్ చిల్ల శ్రవణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు బిజెపి ముఖ్య నాయకులతో గంగడి కృష్ణారెడ్డి చొప్పదండిలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కనీవిని ఎరుగని రీతిలో 2014నుంచి మోడీ సర్కార్ ఇబ్బడి ముబ్బడిగా నిధులు ఇస్తుందని అంతేకాక ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, స్మశాన వాటికలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరయ్యాయని, వీధిలైట్ల నుంచి సిసి రోడ్ల వరకు పశువుల టీకాలు నుంచి కోవిడ్ టీకాల వరకు మోడీ ప్రభుత్వమే ఇస్తున్నదని




కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతి గ్రామానికి ఉపాధి హామీ నిధులనుంచి సీసీ రోడ్లు డ్రైనేజీలను మంజూరు ఇప్పించారని, పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పరీక్ష ఫీజులు ఇప్పటికే చెల్లించారని, చొప్పదండి నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరికరాలు సిఎస్ఆర్ నిధులనుంచి అందించారని గుర్తు చేశారు. స్థానిక సర్పంచ్ గా బిజెపి నాయకులు ఉంటే పార్లమెంట్ సభ్యులతో అనుసంధానంగా ఉండి గ్రామ ప్రజలకు మరిన్ని నిధులతో సేవలు అందించగలరని కావున ప్రజలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇచ్చి సర్పంచులు వార్డు సభ్యులుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరీంనగర్ ఒకటో డివిజన్ కార్పొరేటర్ మండల ఇన్చార్జి కొలగాని శ్రీనివాస్ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, చొప్పదండి మండల ఇంచార్జ్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మొగిలి సారయ్య, భూమిరెడ్డి, కిట్టు గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి,రాపెల్లి శ్రీనివాస్, మంచి కట్ల మల్లేష్, కాయిత సాయి రాజేందర్, జొంగోని తిరుపతి గౌడ్ జక్కుల అంజయ్య, శంకర్ దయ్యాల శేఖర్ చీకట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలు జరుపుకున్న ప్రభుత్వ పెన్షనర్లు.





ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య అన్నారు. శుక్రవారం నాడు హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల జన్మదిన వేడుకలు జరిగాయి. సమావేశానికి సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్య మాట్లాడుతూ ఉద్యోగుల ఐదు డిఏలు పెండింగ్ లో పెట్టిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలకు కక్ష సాధింపు ధోరణి తగదన్నారు. ఇప్పటికే పిఆర్సి ఇవ్వాల్సిన ప్రభుత్వం అసలు ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు సకాలంలో బకాయిలు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కోర్కెల సాధన కోసం ఉద్యమించాల్సిన దుర్గతి పట్టిందన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇచ్చిన గడువు దాటిన తర్వాత కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోయారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఒక్కసారిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గల మెత్తాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్లు పారేపల్లి గురవయ్య, పందిరి నారాయణరెడ్డి, ఎం బాబురావు, అల్వాల చంద్రయ్య, ఎం జగన్నాథచార్యులను శాలువలు, మెమెంటోళ్లతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు ఎంబి దేవదానం, నారప్ప రాజు వెంకటేశ్వరరావు, కెవిఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, ఎస్ లలిత, ఎల్ వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ముక్క మధు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తొండల గోపవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ కన్నం సాహెబ్





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 28,

తొండలగోపవరం గ్రామపంచాయతీలో రెండవ రోజు నామినేషన్ లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున షేక్ కన్నం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ చేబ్రోలు కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ వీర వెంకయ్య కాశీబోయిన శేషు కుమార్ వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య కాశి బోయిన నరసింహారావు వేల్పుల ప్రవీణ్ కాశి బోయిన రామకృష్ణ పింగళి శ్రీనివాసరెడ్డి సుంకర రామారావు చేబ్రోలు నారాయణ షేక్ ఉద్దండు షేక్ బికార్ సాహెబ్ షేక్ నాగులు మీరా షేక్ నాగుల భాష చేబ్రోలు సాంబయ్య తలుపుల బిక్షమయ్య మేడేపల్లి శివకృష్ణ బొబ్బిళ్ళ రాంబాబు మేడేపల్లి మాధవరావు పగడాల సురేష్ మామిళ్ళ నరేష్ పెసరమల్లి వెంకటేశ్వర్లు ఉప్పెల్లి కుమార్ కాశి బోయిన సీతయ్య బాబు చేబ్రోలు హనుమంతరావు చేబ్రోలు అనిల్ చేబ్రోలు చంద్రశేఖర్ చేబ్రోలు రాము

# ఏపీ రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా కలకలం

**జనసముద్రంన్యూస్,రాజన్నసిరిసిల్లజిల్లా రూరల్ నవంబర్ 28**

రాష్ట్రంలోస్క్రబ్‌టైఫస్ బ్యాక్టీరియా కలకలం రేపుతున్నాయి
26 జిల్లాల్లో పాజిటివ్ కేసులు నమోదయ్యాయి
స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం
ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ దద్దుర్లు ఏర్పడతాయి
వారం పది రోజుల తర్వాత జ్వరం, వణుకు తలనొప్పి కండరాల నొప్పులు జీర్ణ సమస్యల రూపంలో ఇన్‌ఫెక్షన్స్ బయటపడతాయి
చిత్తూరు (379) కాకినాడ (141) విశాఖ (123) కడప (91) నెల్లూరు (86) అనంతపురం (68)విజయనగరం (59) తదితర జిల్లాల్లో పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.




# దోమల కోసం వాడే స్లీప్‌వెల్ అగరబత్తీల్లో ప్రమాదకర రసాయనం



**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్**

దోమల నివారణకు వాడే స్లీప్‌వెల్ అగరబత్తీల్లో ప్రమాదకరమైన మేపర్ఫ్లూథ్రిన్ అనే పురుగుమందు ఉన్నట్లు అధికారులు గుర్తించారు
ఇటీవల విజయవాడలోని ఒక షాపులో తనిఖీలు చేసి సేకరించిన నమూనాలను హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్‌కు పంపగా ఈ అగరబత్తీల్లో ప్రాణాంతక రసాయనం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది దీనివల్ల శ్వాసకోశ నాడీ సంబంధిత సమస్యలువచ్చేఅవకాశంఉందనిఅధికారులు హెచ్చరించారుప్రజలు ఈ అగరబత్తీలను వాడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సర్పంచ్ అభ్యర్థిగా పోటీ నుంచి విరమించుకుంటున్నా :ఎన్ ఆర్ ఐ షేక్ సైదులు.

**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ఎస్ కే సైదులు, ఎస్.కె ఖాసిం బేగం స్పష్టీకరణ. ఇల్లూరు గ్రామాభివృద్ధికి సర్పంచ్ గా తన సతీమణి ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టాలని అనుకొని రాజకీయ పరిస్థితులు భిన్నంగాఉండటంతోతాముపోటీనుంచివిరమించుకుంటున్నామని ఎస్ కే సైదులు మరియు ఫేక్ కాసిం బేగం తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టినా వారి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.
తాము మాత్రం ఇల్లూరు గ్రామవాసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోట అంజయ్య అయితే బాగుంటుందని కాంగ్రెస్ అధిష్టానానికి తెలపనున్నట్లు వీరు తెలిపారు.



# మావోయిస్టుల సంచలన ప్రకటన

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్ 28**

మావోయిస్టులు సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తీస్‌గఢ్ (MMC) జోన్ కమిటి ప్రతినిధి అనంత్ పేరిట విడుదలైన లేఖలో 2026జనవరి 1వ తేదీ నుంచి సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామని స్పష్టం చేశారు
ప్రస్తుతం తమ వద్ద ఉన్న ఆయుధాలను అప్పగించి ప్రజాహిత పునరావాస కార్యక్రమానికి అంగీకరిస్తామని లేఖలో పేర్కొన్నారు ఈ ప్రక్రియ శాంతియుతంగా జరిగేందుకు మహారాష్ట్రం మధ్యప్రదేశ్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు
సాయుధ కార్యకలాపాల నుంచి సామాజిక జీవితంలోకి తిరిగి రావడానికి కొంత సమయం అవసరమని పేర్కొంటూ ఈ మేరకు గురువారం లేఖ రాసినట్టు తెలిపారు
అంతకుముందు జరిగిన ఎన్‌కౌంటర్లలో తమ అగ్రనేతలు మల్లేశ్ ఆశు లాంగబాబు ద్వాజ మృతిచెందినట్టు లేఖలో పేర్కొన్నారు ఈ ఘటనలను తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వ విధానాలే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు
అలాగే కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరుతూ తమ నిర్ణయానికి కేంద్ర కమిటీ ఆమోదం ఉన్నట్టు లేఖలో వెల్లడించారు.

# తనుగుల చెక్ డ్యామ్ పేల్చివేతపై కలెక్టర్ కి పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ నేతలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 28**

జమ్మికుంట మండలం తనుగుల చెక్ డ్యామ్‌ను దుండగులు పేల్చివేసిన ఘటనపై పూర్తి వివరాలను అందజేస్తూ, వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు సమర్పించారు.
ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రవి శంకర్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణ ,మరియు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# ఇల్లూరు గ్రామపంచాయతీ లోని వేడివేడిగా ఎలక్షన్ ల వాతావరణం




**జన సముద్రం న్యూస్ ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**

మండలం, ఇల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లో రాజకీయ వాతావరణం వేడివేడిగా ఉంది. పోటీ గట్టిగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. భట్టి విక్రమార్క గారి తరఫు నుంచి, రేణుక గారి వర్గం నుంచి, టిఆర్ఎస్ వర్గం నుంచి ముగ్గురుకీ పోటీ ఉంటుందని ఇల్లూరు గ్రామంలో రాజకీయ పొగ సోకిందని ప్రజల్లో వేడివేడి వాతావరణం కనబడుతుందని అంటున్న గ్రామ ప్రజలు

# లక్కిరెడ్డిపల్లి లో అణగారిన వర్గాల ఆరాధ్యుడు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 28**

లక్కీరెడ్డిపల్లిలో మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని బీసి వేదిక ఆధ్వర్యంలో అయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూలే వర్ధంతి ని జరుపుకొన్నారు ఈ కార్యక్రమంలో బీసి నాయకులు విజయభాస్కర్,రమణ గురుస్వామి మార్కెయార్డ్ డైరెక్టర్ క్రిష్ణ, జయచంద్రనాయుడ, రవీఆచారిబసయ్య, వెంకట రమణ, పుల్లయ్య, మొదలగువారు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు



# ముఖ్యమైన లేదా అత్యవసరాలు కోసం తీసుకువెళ్లే నగదుకు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి.. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా



**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

అత్యవసరాలు కోసంలిసర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి లిమీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి
ఇట్టి దరఖాస్తు తో తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ను లేదా నాయబ్ తాసిల్దారును కలిసిన వెంటనే సర్టిఫికెట్ జారీ చేయబడును
ఏమైనా సాంకేతిక కారణాలతో సర్టిఫికెట్ జారీ చేయడంలో ఆలస్యం జరిగిన యెడల, నామినేషన్ పత్రంలోని“ మూడవ భాగం లో “ కుల ధృవీకరణకు సంబంధించి తాసిల్దారు గారుతో కానీ నాయబ్ తాసిల్దార్ గారితో కానీ ధ్రువీకరణ చేసుకొనవలెను. నామినేషన్లు పూర్తి అయ్యేవరకు తాసిల్దార్ కానీ లేదా నాయబ్ తాసిల్దారు కానీ కార్యాలయంలోనే అందుబాటులో వుంటారు. కావున గమనించగలరు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి నిబంధనల మేరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలి ముందస్తు అనుమతులు లేకుండా మీటింగ్ లు, రాజకీయ ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించ రాదు
ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రూ. 50వేలకు మించి నగదును వెంట తీసుకువెళ్ల రాదు
తనిఖీల సందర్భంగా అదనపు నగదును గుర్తిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందిలికావున తగు జాగ్రత్త వహించగలరు.
ముఖ్యమైన లేదా అత్యవసరమైన పనుల కోసం తీసుకు వెళ్లే నగదు కు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి కావున ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ పౌరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా అధికారులకు సహకరించగలరని కోర నైనది. తాసిల్దార్ మధిర

# మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ.

**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా ఈరోజు శుక్రవారంశ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.
అన్నదానకార్యక్రమంలోపాల్గొన్నదాతలుమాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మస్వరూపమనిప్రతిఒక్కరూపుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదానకార్యక్రమానికితుములూరు రాజా గారు,భవాని గార్ల కుమారుడు ఆర్యన్



సూర్య గారి పుట్టినరోజు సందర్భంగా, కాకరపర్తి శ్రీనివాసరావుగారు,శ్రీదేవి గారు,కోట పవన్ గారు, పావని (వారాహి హెూమ్ ఫుడ్స్) గార్ల ఆర్థిక సహకారంతోఅన్నదానకార్యక్రమంనిర్వహించబడినది.
ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్మోహన్ రావు,చారుగుండ్ల నరసింహమూర్తి, దాచేపల్లి రాము, కాజా చక్రధరరావు,చెదేరామకోటేశ్వరరావు,బవిరిశెట్టిసాంబ శివరావు,నేరెళ్ల శ్రీనివాసరావు,వేముల నవీన్ కుమార్,పెరుమాళ్ళవెంకటసత్యనారాయణ,కొత్తూరు నరసింహారావు,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, కొల్లా శ్రీనివాసరావు, తల్లాడ సురేష్,వేములపల్లి ప్రసాద్, సముద్రాల పాపారావు,నంబూరు మురళి, దోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.
అన్నదానానికి సహకరించిన దాతలను దేవ్యాలయం కమిటీ సత్కరించడం జరిగినది.
లిఅన్నదాన కార్యక్రమం చేయదలుచుకున్న వారు సంప్రదించవలసినసెల్‌నెంబర్స్:9848677901, 9440162180,9440197581

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

## నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల ప్రధాన కూడళ్లలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 28**

రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత హుందాగా ప్రవర్తించాలని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిని పట్టుకొని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ఇలాంటి పద్ధతి మార్చుకోకపోతే భౌతిక దాడులకు సైతం వెనకాడబోమని హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. శుక్రవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి ప్రోటోకాల్ లో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడడం
సిగ్గు చేటని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే కళ్యాణ లక్ష్మి చెక్కులు




పంపిణీ చేసే సమయంలో ముఖ్యమంత్రి ఫోటో లేకుండా చెక్కులు పంచుతున్నాడని అది భయం కాదా అని అన్నారు. పైకి గంభీరపు మాటలు మాట్లాడుతూ లోలోపల భయపడే వ్యక్తి కౌశిక్ రెడ్డి అని,ఎమ్మెల్యే అధికార నివాసాన్ని తన పార్టీ ఆఫీసుగా మార్చుకొని ప్రోటోకాల్ తప్పుతున్న కౌశిక్ రెడ్డికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తడాఖా ఏంటో చూపిస్తామని అన్నారు.
బుద్ధి మార్చుకొని హుజూరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,ఓట్లువేయకపోతే చస్తాం అని సెంటిమెంట్ డైలాగులు కొట్టి,గెలిచిన తరువాత రూపాయి నిధులు తీసుకురాకపోగా హుజూరాబాద్ పరువు తీస్తున్నాడనీ అన్నారు. ఇకపై కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చిల్లర మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# హుజురాబాద్ లో ఘనంగా జ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 28**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రహదారిపై గల కూడలిలో పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపెల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో
మహాత్మా జ్యోతిరావు పూలే 136 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గఇంచార్జివొడితెలప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే దంపతులు బాలబాలికల చదువు కోసం ఆ కాలంలో చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వొడితెల ప్రణవ్‌మాట్లాడుతూ..అక్షరయోధుడుజ్యోతిరావుపూలే ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించడమే
నిజమైన నివాళి అని అన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శమని అన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అది అందరి హక్కు అని, అక్షరాస్యత అందరికి అందాలని ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి పూలే ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, సందెల వెంకన్న, బుర్ర కుమార్, ఉపాధ్యక్షులు మార్త రవీందర్, మధు, చిలకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్ అధ్యక్షత వహించగా, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, డైరెక్టర్లు మాచర్ల నరేష్, పూర్ణచందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, రామ్ రాజేశ్వర్, శ్రీనివాస్, రాజ్ కుమార్, సొల్లు బాబు, ఎర్ర రవీందర్, బీఆర్ గౌడ్, కేఆర్ బిక్షపతి, మిడిదొడ్డి రాజు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్28**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తుంది.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో శుక్రవారం రోజు నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తుంది .దీంట్లో భాగంగా శుక్రవారం రోజు జమ్మికుంటలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టు లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ ఆపరేషన్ పై



అవగాహన కల్పించడంతోపాటు ఆపరేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి క్లుప్తంగా వివరించారు,శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులుపాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు. అర్హులైన పురుషులు నవంబర్ 29 వ తేదీ డిసెంబర్ 1వ తేదీ రోజులలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్,డిసెంబర్ 2 మరియు 4 తేదీలలో హుజూరాబాద్ ఏరియా హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోగలరని ఇటువంటి కుటుంబ నియంత్రణ శిబిరాలను అర్హులైన పురుషులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిండెంట్ సివిల్ హాస్పిటల్, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం లేకుండా పోలవరం జిల్లా ఇవ్వడమేంటీ:ఆదివాసీపార్టీ

**జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 28**



అల్లూరి జిల్లా పాడేరుపోలవరం నియోజకవర్గం లేకుండా పోలవరం జిల్లా ఇవ్వడమేంటని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసారు.రాజబాబు మాట్లాడుతూ జాతీయ ప్రాజెక్ట్ అయినా పోలవరం జిల్లా పేరు పెట్టి పోలవరం నియోజవర్గం లేదా పోలవరం నియోజవర్గం పరిధి అయినా కె ఆర్ పురం డివిజన్ లో పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాలతో పాటు షెడ్యూల్డ్ ప్రాంతం ఉండగా వాటిని విస్మరించడాన్ని ఆదివాసీలే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడా నివ్వెర పోయారని,గతంలో చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చి పోలవరం జిల్లా ఇస్తానని హామీ ఇచ్చారని,హామీలివ్వడమే తప్పా అమలు చేయడంలో చంద్రబాబు డొల్లతనం మరొక్కసారి రుజువైందని,జిఓ 3ని ఇస్తానని ఆదివాసీలకు ఇచ్చినహామీ నెరవేర్చని చంద్రబాబు మరొక్కసారి పోలవరం జిల్లా విషయంలో ఆదివాసీల ఆశలు అడియాసలు చేసారని,ఇప్పటికీ సమయముంది కనుక మరొక్కసారి పునరాలోచన చేసి పోలవరం జిల్లాలోకి కెఆర్ పురం డివిజన్ని కూడా కలిపాలని,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గట్టిగా కృషి చేస్తే పెద్ద కష్టం కాదని,కృషి చేయకపోతే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరిస్తూ,పోలవరం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తో పాటు పోలవరం ప్రాంత కూటమి నాయకులు కూడా గట్టిగా కృషి చేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీపార్టీ నాయకులు మద్దేటి అంజిరెడ్డి,పండా కృష్ణమూర్తి, కురసం సత్యనారాయణ దొర, బలిజే చిన్నారెడ్డి, కుంజం తమ్మన్న దొర,నక్కెల శ్రీనివాస్ రావు, కర్రం రామదాసు దొర, మడకం వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# జాతీయఉపాధిహామీ పథకంగ్రామసభగదభపాలెంలో



**జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా ,కొయ్యురు మండలం గదభపాలెం గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, గ్రామ సభ ఈ రోజు గదభపాలెం పంచాయితీ లో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉల్లి నర్సమ్మ, డౌనూరు ఎంపిటిసి బిడిజన అప్పారావు గారు, మాజీ సర్పంచ్ నీలపు సూరిబాబు పాల్గొన్నారు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి మాట్లాడుతూ ఈ గ్రామ సభ ఉద్దేశం కొత్త పనులు,పెట్టుకొవడం కోసం గ్రామంలో ప్రతి ఒక రైతు లబ్ధి పోందాలి కాబట్టి, ప్రతి ఒక్కరూ ఈ పనులు,విఆర్పీ, మెట్లలకు మన యొక్క డాక్యుమెంట్ ఇచ్చి వర్కులు పెట్టించుకోవలని , తెలిపారు మరియు ప్రజా ప్రతినిధులు,ఎపిఎం గారు టిఎ చిలుకు బాబు, పంచాయితీ సెక్రటరీ, రాంబాబు గారు, పెసా కార్యదర్శి ఉల్లి రాంమూర్తి, గాంధీ,సమీరేడ్డి దార కొండ, పోట్టిక నూకరాజు, విఆర్పీలు చిరంజీవి,ప్రేమ,మర తలుపులు,మర మత్యకొండ, ఎడ్ల నాగేశ్వరరావు , బుల్లి బాబు, రాంబాబు,శివ ,తుబే చంద్రరావు, రాంబాబు, గ్రామస్తులు తదితరులు అందరు పాల్గొన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

## ప్రజలందరికి శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే అమిలినేని.





**కుందుర్పి నవంబర్ 28, జనసముద్రం న్యూస్**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికి స్వచ్ఛమైన, శుద్ధి చేయబడిన తాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకు ప్రతి గ్రామంలోనూ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు.. నేడు అనంతపురం జిల్లా కుందుర్పి మండలం మాలయనూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి గ్రామస్థులు, టీడీపీ నాయకులు తప్పేట్లు, డ్రమ్స్ లతో ఘన స్వాగతం పలికగా గ్రామంలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ వారి ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల వ్యయకంతో నిర్మించిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు..

# అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,నవంబర్ 28.**



పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ విజయపురి సౌత్ గల ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు డిసెంబర్ 03 న (బుధవారం) తారీకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని కళాశాల ప్రిన్సిపల్ డా. నయీమ్ భాను తెలిపారు. కళాశాలలో గణితం 01 (మైనర్ సబ్జెక్టు) ఖాళీగా ఉందని దానికి కావలసిన అర్హతలు సంబంధిత సబ్జెక్టు లో రెగ్యులర్ పీజీ లో ఖచ్చితముగా 55% మార్కులు తప్పకుండా ఉండాలి. యు జి సి సెట్ , ఏపీ సెట్, పీహెచ్డీ మరియు అనుభవం కలవారికి ప్రాధాన్యత ని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం లో సబ్జెక్టు చెప్పేవారు మాత్రమే అర్హులని చెప్పారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో 03.12.2025 ఉదయం 10 గంటలకుకాలేజీలోఇంటర్వ్యూకునిర్వహించబడును.ఆసక్తికలఅభ్యర్థులుaprdc.nagarjunasagar@gmail.com న కు తమ వివరాలు మరియు సర్టిఫికెట్లు పిడిఎఫ్ లో పంప వలెను అని తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కొరకు 8688169290 నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

# ఉప సర్పంచ్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం - మదనపల్లి కురవంక





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 28:-**

మదనపల్లె రూరల్ మండలం కురవంక ఉప సర్పంచ్ బైగారి భారతి నాయుడు పై నెగ్గిన అవిశ్వాసం.
మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి సమక్షంలో ఉప సర్పంచ్పై అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు మెజారిటీ వార్డు సభ్యులు ఉప సర్పంచ్ కు వ్యతిరేకంగా ఓటు వేయడం జరిగింది.

# టీచర్లు రోజంతా నిలబెట్టి బూతులు తిట్టారని విషం తాగి విద్యార్థిని ఆత్మహత్యకు యత్నం

- విషమించిన విద్యార్థిని పరిస్థితి
- పలుమార్లు ఫోన్ చేసినా స్పందించిన బి. కొత్తకోట ఎంఈఓ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 28:-**

అన్నమయ్య జిల్లాలో అమానుషఘటన చోటు చేసుకుంది. టీచర్లు విద్యార్థినిని రోజంతా నిలబెట్టి, బూతులు తిట్టడంతో అవమానం తాళలేక విషం తాగి ఆత్మహత్యకుయత్నించి అపస్మారక స్థితికి చేరుకుంది. గురువారం వెలుగు చూసిన ఘటనపై బాధితురాలి కుటుంబీకులు తెలిపిన వివరాలు బి.కొత్తకోట మండలం, శంకరాపురం జెడ్పి హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూలు కు సరిగా రావడం లేదని ఆ స్కూల్ టీచర్లు మంద లించడంతో పాటు, స్కూల్ బయటే రోజంతా నిలబెట్టి తోటి విద్యార్థుల మధ్య తీవ్రంగా అవమానించారు. దీంతో తీవ్ర మనస్థాపంచెందిన ఆ పదో తరగతి విద్యార్థిని విషం తాగి ఆత్మ హత్యాయత్నంకు పాల్పడింది. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గంలోని



బి.కొత్తకోట మండలం, బూసిపల్లికి చెందిన కే. విజయ భాస్కర్ రెడ్డి కుమార్తె కే. జానకి రాణి (16), మండలంలోని శంకరాపురం జెడ్పి హైస్కూల్లో పదో తరగతి చదువుతోంది. జానకి రాణి స్కూలుకు సక్రమంగా రావడం లేదని టీచర్లు మందలించడమే కాకుండా స్కూలు బయట నిలబెట్టారు. తోటి విద్యార్థుల ముందే అసభ్య పదజాలంతో బూతులు తిట్టారు. దీంతో ఆ విద్యార్థిని తీవ్ర మనస్థాపం చెంది, సాయంత్రం స్కూలు వదలగానే ఇంటికి వచ్చి, పుస్తకాలు కొనాలని ఇంట్లో డబ్బు తీసుకొని వెళ్లి బజార్లో పురుగుల మందుకొని, అక్కడే తాగేసి ఇంటికి వచ్చింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందించారు. డాక్టర్ల సలహాతో అక్కడి నుంచి వెంటనే మదనపల్లె జిల్లా అస్పత్రికి తరలించారు. డాక్టర్లు చికిత్సలు అందించి పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు రెఫర్ చేశారు. ప్రస్తుతం జానకిరాణి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు.

ఈ విషయమై బి కొత్తకోట ఎంఈఓ రెడ్డిశేఖర్ ను వివరణ కోరగా స్కూల్లో విచారణ చేసి నిజమని తేలితే బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలకు డి ఈ ఓ కు సిఫార్సు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తన బిడ్డను తోటి విద్యార్థుల ముందర అసభ్యపదజాలంతోదూషించిరోజంతానిలబెట్టడంతో నే మనస్థాపం చెంది విషం తాగి ఆత్మహత్యకు యత్నించిందని విద్యార్థిని అమ్మమ్మ జయమ్మ, మామ ఆరోపించారు.

# ఒంటిమిట్టను రెవెన్యూ డివిజన్గా ప్రకటించాలి - తహసిల్దార్ కు వినతి పత్రం

## కడప జిల్లా లోనే ఒంటిమిట్ట, సిద్ధవటం లు అనుబంధంగా కొనసాగాలి

**ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్ , నవంబర్ 28:**

కడప జిల్లాలో పరిపాలనా పునర్వ్యవస్థీకరణ పేరుతో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌కు మార్చే ప్రభుత్వ ప్రాథమిక గెజిట్ ప్రకటించిన తర్వాత ప్రాంతీయ ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది . ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేసి

ఒంటిమిట్టను స్వతంత్ర రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఒంటిమిట్ట రెవెన్యూ డివిజన్ జేఏసీ నేతలు డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసిల్దార్ దామోదర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు.

**జేఏసీ ప్రధాన డిమాండ్లు**

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను రాజంపేట డివిజన్‌కు మార్చే ప్రాథమిక గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలి. ఒంటిమిట్టకు స్వతంత్ర రెవెన్యూ డివిజన్ హోదా ఇవ్వాలి. కడప జిల్లాకే పరిపాలనా అనుబంధం కొనసాగించాలి. ప్రాంతీయ ప్రజల సౌలభ్యం,భౌగోళికపరిస్థితులు, అభివృద్ధి అవసరాలు,



చారిత్రక–ఆధ్యాత్మిక

**ప్రాధాన్యం పరిగణనలోకి తీసుకోవాలి.**

ఒంటిమిట్ట ఎందుకు రెవెన్యూ డివిజన్ కావాలి?
ప్రసిద్ధ శ్రీ కొదండరామస్వామి దేవస్థానం ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రం ఒంటిమిట్ట, జనాభా, విస్తీర్ణం, రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల పరంగా స్వతంత్ర రెవెన్యూ డివిజన్‌కు అర్హత కలిగిన కేంద్రమని జేఏసీ వర్గాలు పేర్కొంటున్నాయి.

పరిపాలనప్రజలకుచేరువకావడమేకాకుండా,ప్రభుత్వంఅందించేసేవలనుసమర్థవంతంగాసమీకరించడానికి ఒంటిమిట్ట అనువైన ప్రాంతమని వారు భావిస్తున్నారు.

**తాహసిల్దార్ కు జేఏసీ వినతిపత్రం**

ప్రజల అభిమతాన్ని ప్రభుత్వానికి తెలియజేయడానికి జేఏసీ నాయకులు ఒంటిమిట్ట తాహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రాథమిక గెజిట్ రద్దు చేయాలని, ఒంటిమిట్టను స్వతంత్ర డివిజన్‌గా గుర్తించాలనీ తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేసినతల్లో ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ వైస్ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కట్టా యానాదయ్య టిడిపి నాయకులు రఘురామిరెడ్డి తదితరులు ఉన్నారు

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

## ఘనంగా జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 28:**

అణగారిన కులాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు,పేద వర్గాలు ,మహిళలు చదువుకోవడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత బహుజ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.

శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సమానత్వం కోసం సమాజంలోని అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించడం కోసం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, అన్యాయాలు దూకుడు విధానాలపై ఉద్యమించిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన పూణేలో మహిళల చదువు కోసం 1948లో మొట్టమొదటి పాఠశాల స్థాపించారు అని అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగాతీసుకొనిసమాజఅభివృద్ధికి తోడ్పడాలన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని, ఈరోజుల్లో మహిళలు విద్యనభ్యసించుచున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల పుణ్యమేనని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు ,మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 43వరోజు అన్నదాన కార్యక్రమంలో

## సబ్బేళ్ళ పురుషోత్తమరెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రి దుర్గారెడ్డి,నవంబర్:28**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.

43వరోజుఅన్నదానకార్యక్రమంలోసబ్బేళ్ళ వీరవెంకట కృష్ణాపురుషోత్తమరెడ్డి శ్రీమతి అనసూయ దంపతులు వారి కుమారుడు బుల్లి వెంకటరెడ్డి(జెమ్మి) శ్రీమతి తేజలతదంపతులువారిమనవడుకార్తీకపురుషోత్తమరెడ్డి మరియు వారికుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 80 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు మరియు ఆయనకు స్వాములు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

అలాగేఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.





# రాష్ట్రస్థాయి గట్కా పోటీలకు ఆరుగురు పందలపాక విద్యార్థుల ఎంపిక



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,నవంబర్:28**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం పందలపాకలోని శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) కు గౌరవం దక్కింది.

ఈ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అండర్–17, అండర్–19 విభాగాల్లో రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ గట్కా క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. తాజాగాకాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎంపికల్లో విశేష ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువరాజారెడ్డి తెలిపారు.అండర్–17 విభాగంలో ఇమ్మంది సత్య హర్షిని,కొమ్ము జాహ్నవి, నూలు అపర్ణ, భవ్యశ్రీ అండర్–19 విభాగంలో గొలుగూరి శ్రావ్యరెడ్డి, దేవాది అలేఖ్యలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈనెల 29 నుండి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లోఉమ్మడి తూర్పుగోదావరి జట్టుకు ప్రాతినిధ్యంవహించనున్నారనియువరాజారెడ్డితెలిపారు.విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన యువరాజారెడ్డి, భీమేశ్వరరెడ్డిలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్ల శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు,పీఎంసీ చైర్మన్ పంపన వీరసత్యనారాయణ, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయుడు నాగబాబు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థులకు విజయకేతనం స్టడీ మెటీరియల్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు






**జనసముద్రం న్యూస్పోలవరం ప్రతి నిది**
**జీలుగుమిల్లి న్యూస్ నవంబర్ 28**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంపోలవరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు బలమైన పునాది మీద నిర్మితమవుతుందని, చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు.

విజయం కోసం క్రమశిక్షణ, కష్టపాటు, లక్ష్యసాధనకు నిబద్ధత ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువులో మెరుగై కుటుంబం, గ్రామం, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవోలు శ్రీనివాస్, బుచ్చిదొర, పాఠశాల సిబ్బంది, నాయకులు గుడెల్లి లక్ష్మణ్, సిరిబత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.

## అప్స బడ్జెట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

**?విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్**

బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) ఎల్లప్పుడూ ముందుంటుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్య రాజు తెలిపారు. 'హలో మిత్రమా ఎలా ఉన్నారు' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గం రెండు రోజుల పాటు విజయవాడ పరిసర ప్రాంతాలలోని పాఠశాలలను సందర్శించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈరోజు ఉదయం 9:30 గంటలకు ముస్తాబాద్‌లోని నవభారత్ హైస్కూల్‌ను రాష్ట్ర కార్యవర్గం సందర్శించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ, చిన్న చిన్న విద్యాసంస్థల వద్దకు వెళ్లి, వారి సమస్యలు విని, వాటిని ప్రభుత్వానికి తెలియజేసే కార్యక్రమాన్ని అప్స రూపొందించిందని చెప్పారు. ప్రస్తుతం పదవ తరగతి నామినల్ రోల్స్ పంపే విషయంలో ఎదురవుతున్న సమస్యలను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించినట్లు తెలిపారు.




?స్టేట్ కౌన్సిల్ చైర్‌పర్సన్ సుందర్ రామ్ మాట్లాడుతూ, 'ప్రతి స్కూల్‌కి అప్స' కార్యక్రమంలో దాదాపు 13 జిల్లాలు పూర్తయ్యాయని, ప్రస్తుతం 16వ జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాలో పర్యటిస్తున్నామని చెప్పారు. పాఠశాలల సందర్శనలో తమ దృష్టికి వచ్చిన అనేక సమస్యలపై త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, వాటి పరిష్కారానికి విధివిధానాలు రూపొందిస్తామని తెలియజేశారు.

?ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ కో చైర్మన్‌లు ఎం. రవీంద్రబాబు, ఈ. రామచంద్రారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం. జనార్దన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్. మాణిక్యాలరావు, రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ రామకృష్ణ రెడ్డి, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు ఐ. గణపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని సింహాచలం, వి.సి.ఎస్ అండ్ టి.ఎ. అధ్యక్షుడు ఎం. శ్రీహరి రావు, కార్యదర్శి బి. గణేష్ బాబు,గవర్నింగ్ బాడీ సభ్యులు గోన సాంబశివరావు, హరిమల్ల మోహన్ రెడ్డి, షేక్ ఇమామ్, తాళ్లూరి శ్రీనివాసరావు, సింగ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి జయప్రకాష్, కోశాధికారి రాధాకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, గుండె స్లీవ, మధుసూదన్ రెడ్డి, కోటేశ్వరరావు మరియు పాఠశాల కరస్పాండెంట్ షేక్ జాకీర సుల్తానా తదితరులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం రాష్ట్ర కమిటీని సత్కరించింది

## ఒంటిమిట్ట సిద్దవటం మండలాలను కడపలోనే కొనసాగించాలనీ తాహసిల్దార్ కు వినతి పత్రం

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, నవంబర్ 28:**



ఒంటిమిట్ట మరియు సిద్దవటం మండలాలను కడప రెవిన్యూ డివిజన్ నుండి రాజంపేట డివిజన్ కు మార్చుతూ ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్ స్థానిక మండలాల ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, శుక్రవారం ఒంటిమిట్ట మండలటీడీపీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, టీడీపీ గ్రామ కమిటీ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, టీడీపీ గ్రామ కమిటీ కార్యదర్శి బి. గోవిందు, ఎస్సి సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య గ్రామ ప్రజలు కలిసి ఒంటిమిట్ట తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడప డివిజన్ లోనే కొనసాగిచాలని, 25 కి. మీ. దూరంలో ఉన్న కడపకు 70 కి. మీ. దూరం రాయచోటి కి వెళ్లి రావడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, రాజంపేటను గత ప్రభుత్వం జిల్లా చేస్తామని అన్యాయం చేసిందని తిరిగి ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు ఎంతో అనుకూలంగా ఉన్న కడప డివిజన్ నుండి రాజంపేట డివిజన్ కు మార్చడం, ప్రజల్లో మరింత ఆగ్రహం వ్యక్తం అవుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు, మనోభావాలు గౌరవిస్తూ, పార్టీలకు అతీతంగా ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడపడివిజన్ లో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి... సామాజిక అసమానతలును ఛేదించిన కాంతి రేఖ పూలే

**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 28**

రాయచోటిలో పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ వైఎస్ఆర్ సిపి నాయకులు.

అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా,కాంతి రేఖగా నిలిచారన్నారు. అటువంటిఉద్యమకర్త,సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పూలే ఆశయాలకనుగుణం గా గత జగన్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికికృషిచేసిందనిఆయనగుర్తుచేశారు.

రాయచోటి పట్టణ నడిబొడ్డున పూలే విగ్రహాన్ని అప్పటిఎంఎల్ఏశ్రీకాంత్‌రెడ్డిఏర్పాటుచేశారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో పూలే జయంతి,వర్ధంతి వేడుకల సందర్భంగా రాయచోటి లోని పూలే




విగ్రహానికి ముస్తాబు చేసి,ఘనంగా నివాళులర్పించే వారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల సదరు విగ్రహం ప్రమాదానికి గురై దెబ్బతిందని, ఆ విగ్రహానికి కూటమి ప్రభుత్వం మరమ్మతులు కూడా చేపట్టకపోవడం దారుణమన్నారు. నేడు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా అధికారులు, కూటమి నాయకులుముస్తాబుచేసిఘనంగా,వర్ధంతినినిర్వహించిఉంటే చాలా బాగుండేదన్నారు. కూటమి ప్రభుత్వానికిబిసిలపైచిత్తశద్ధిఏంటోదీన్నిబట్టేఅర్థమవుతోందన్నారు. 5 నెలల క్రితం బస్సు ఢీకొని జ్యోతిరావు పూలే విగ్రహం ప్రాంగణం ధ్వంసమైనా కూటమి ప్రభుత్వంలో నేటికి మరమ్మతులకు నోచుకోని పరిస్థితి. ఇదేనాబిసిలపైవున్నగౌరవం. అనివైఎస్ఆర్సిపి



రాష్ట్రబీసీసెల్అధికారప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలోనియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగారాజాయాదవ్. మాజీఎంపీపీనాగభూషణం. మాజీ ఎంపిటిసి శివయ్య. సువాసి శ్యాం కుమార్. రాష్ట్ర ట్రెండ్ యూనియన్ కార్యదర్శి సంజీవయ్య. జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు బుజ్జి బాబు. జిల్లా శాలివాహన అధ్యక్షులు నాగేంద్ర. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి అంజయ్య. రజక సంఘం మండల అధ్యక్షులు జగదీష్. పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇంతియాజ్. వైయస్సార్ ఖదీర్. సాదిక్. శివ. పలువురు పాల్గొన్నారు...

## చింత పిచ్చల పెద్ద నాగయ్య మృతదేహానికి నివాళులర్పించిన సురేంద్ర రెడ్డి

**రామాపురం జన సముద్రం న్యూస్ నవంబర్ 28**

రామాపురం మండలం లో చిట్లూరు గ్రామం ఏకిలపల్లి చెందిన చింత పిచ్చల పెద్ద నాగయ్య చాలాకాలం ఆరోగ్యంతో బాధపడుతూ ఈరోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందారు కార్యకర్తల ద్వారా తెలుసుకున్న రామాపురం మండలం టీడీపీ అధ్యక్షులు గాలివీటి సురేంద్రారెడ్డి ఏకిలపల్లి లో ఉన్న వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారిపవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.. వారి వెంట టిడిపి నాయకులు నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి ఇంత పిచ్చిల రామకృష్ణ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు....




## 2025 సం డిసెంబర్ 31 వీడ్కోలు పలికి 2026 జనవరి 4 వరకు స్వాగతిస్తూ సిఐటీయు జాతీయ 18వ మహాసభల్ని జయప్రదం చేద్దాం

## !! జివిఎంసి లో ఉన్న కాంట్రాక్టు / ఔట్ సోర్సింగ్ వర్కర్స్ పర్మినెంట్ కోసం, పోరాటానికి నాంది పలుకుదాం

**జనసముద్రం న్యూస్, కంచరపాలెం,**
**విశాఖపట్నం,జనసముద్రం న్యూస్,నవంబర్29,**

రాష్ట్ర మున్సిపల్ కార్మికులందరికీ పిఆర్సి జీతాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 2023సం,డిసెంబర్26 నుంచి 2024సం,. జనవరి 10 వరకు చేసిన సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని, లక్ష్యంతో ఈ మహాసభలు తీర్మానాలు ప్రకారంగామరోపోరాటానికి దూసుకుపోవాలన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించాలని, ఐక్య పోరాటాలకు ఈ మహాసభలు ఉపయోగపడతాయన్నారు.

ఈ సందర్భంగా జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 85,86,88 పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశంలు నిర్వహించారు. గొలగాని అప్పారావు జోన్ బాధ్యులు కార్యదర్శి, ఎస్.గణేష్ విశ్వనాథం తదితరులు పాల్గొని మాట్లాడుతూ, తేది:- 29 -11-2025 (శనివారం) మధ్యాహ్నం 3గంటలకు జివిఎంసి విస్తృతస్థాయి సమావేశం కంచరపాలెం సిఐటియు ఆఫీస్(బొట్టానరసింహారావు భవన్)లో యూనియన్నా ఉంది. ఈ సమావేశానికి జోన్ బాధ్యులు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, సెక్షన్స్ బాధ్యులు, కమిటీలు తప్పనిసరిగా హాజరు కావాలి పిలుపునిచ్చారు.



## దళిత ఆడబిడ్డ పెళ్లికి టిడిపి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్ ఆర్థిక సాయం




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 28:**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రానికి చెందిన నర్సింగాల పిచ్చయ్య, అంజనమ్మ దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి టిడిపి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పెళ్లి కుమార్తె మౌనిక తల్లి అంజనమ్మ కు లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బసిరెడ్డి, సిద్ధారెడ్డి, వేణు గోపాల్ లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో కూటమి పాలన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జన సముద్రం న్యూస్ నవంబర్ 28**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

గోపాలపురం మండలం చెరుకుమిల్లి లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించి నివాళులర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నటుడుగా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని కొనియాడారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో గోపాలపురం మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన. హోటలలో మద్యం అమ్మిన సేవించిన కఠిన చర్యలు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ నవంబర్ 28**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం మండల ఎస్సై . వెంకట సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రామాపురంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన హెూటలలో మద్యం అమ్మిన సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

ఎవరైనా కొత్త వ్యక్తులు రాత్రి వేళల్లో సంచరించిన మాకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు

మరియుమద్యంసేవించివాహనాలునడిపిన వాహనదారులకు లైసెన్సులు హెల్మెట్లు లేకపోయినా తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు




## గుండాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్న టి నరసాపురం ఎస్ఐ జయ బాబు



**జనసముద్రం న్యూస్ చింతలూరు నవంబర్ 28**

టీ.నర్సాపురంఎస్ఐజయబాబు అందిన సమాచారం పై వారి యొక్క సిబ్బందితో కలిసి టీ. నర్సాపురం మండలం,తెడ్లంగ్రామంలోమెరుపుదాడినిర్వహించారు. గుండాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గుండాట ఆడుతున్న ఈ ఐదుగురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కేసు నమోదు చేయడమైనది.

స్వాధీనం చేసుకున్నవి వివరాలు నగదు 3,500/- సామగ్రి గుండాట బోర్డు, 6 డైస్ (పాచికలు) ఎ

ఈ సందర్భంగా ఎస్ఐ జయ బాబు మాట్లాడుతూ, పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడిన యెడల, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.

అటువంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 కు గాని పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## మగ తోడు లేని మహిళల మేకల ప్రాణాలు కాపాడండి బాధితులు:-బల్లాపురం. సుబ్బలక్ష్మమ్మ ,బల్లాపురం. రమ్య



**ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 29**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులు వారి పల్లి మండలం పెద్ద ఓరం పాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామం రజకుల కులానికి చెందిన కడు పేదరిక కుటుంబానికి చెందిన మగ తోడులేని ఒంటరి మహిళల జీవనాధారమైన మేకలు వారం రోజుల నుండి రోజుకో మేక మరణిస్తున్నాయని మేకల ప్రాణాలు కాపాడండి మహా ప్రభు అంటూ బోరున విలపిస్తున్నారు ఎలాంటి జీవనాధారం లేని ఆ ఒంటరి మహిళల జీవనాధారమైన మేకల వింత వ్యాధితో మరణిస్తూ వారి జీవనాధారం దూరమైపోతున్న సంగతి తెలుసుకున్న గ్రామస్తులు ప్రభుత్వం ఆ పేద మహిళలను ఆదుకోవాలని వారి మేకలకు సరైన వైద్యం చేయించాలని గ్రామములోని పెద్దలు, చల్లా లక్ష్మీకర్ రెడ్డి, పామూరు రామసుబ్బారెడ్డి, చల్ల .సుధాకర్ రెడ్డి, పి. చిన్నచంగల్రెడ్డి, చంగల్ రెడ్డి. తెలుపుతున్నారు

# టెన్త్ నామినల్ రోల్స్ సమస్య పరిష్కారం:
## పాఠశాలల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరిస్తున్నామని వెల్లడి.

ముస్తాబాద్ నవంబర్ 28
( జన సముద్రం ప్రతినిధి సురేష్ )

కృష్ణాజిల్లా గన్నవరం మండలం, బడ్జెట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అప్స ఎల్లప్పుడూ ముందుంటుంది.

బడ్జెట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికిఅప్సఎల్లప్పుడూ ముందుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు తెలియజేశారు హలో మిత్రమా ఎలా ఉన్నారు అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గం రెండు రోజులపాటు విజయవాడ పరిసర ప్రాంతాలలోని పాఠశాలలను సందర్శించాలని నిర్ణయం తీసుకుంది.

ఇందులో భాగంగా ఈరోజు ఉదయం 9:30 నిమిషాలకు ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ ను పాఠశాలరాష్ట్ర కార్యవర్గం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ స్కూల్ కి అబ్స భాగంలో చిన్న చిన్న విద్యాసంస్థల వద్దకు వెళ్లి ఆ విద్యా సంస్థల అధినేతలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ విని వాటిని ప్రభుత్వానికితెలియపరిచేకార్యక్రమాన్నిరూపొందించడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో పదవ తరగతి నామినల్ రోల్స్ పంపే విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించామని






తెలియపరచడం జరిగింది.

స్టేట్ కౌన్సిల్ చైర్ పర్సన్ సుందర్ రామ్ మాట్లాడుతూ ప్రతి స్కూల్ కి అప్సా కార్యక్రమంలో దాదాపు 13 జిల్లాలు పూర్తయ్యాయని ఇప్పుడు 16వ జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాలో తిరుగుతున్నామని, పాఠశాలలు సందర్శించినప్పుడు అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఆ సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే విషయంపై విధివిధానాల రూపొందిస్తామని తెలియజేశారు.

కార్యక్రమంలో స్టేట్ కౌ కౌన్సిల్ కో చైర్మన్ లు ఎం రవీంద్రబాబు, ఈ రామచంద్రారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎం జనార్దన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ మాణిక్యాలరావు, రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ రామకృష్ణ రెడ్డి, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు ఐ గణపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని సింహాచలం, వి సి ఎస్ అండ్ టి ఏ అధ్యక్షులు ఎం శ్రీహరి రావు, కార్యదర్శి బి గణేష్ బాబు, గవర్నింగ్ బాడీ సభ్యులు, గోన

సాంబశివరావు హరిమల్ల మోహన్ రెడ్డి షేక్ ఇమామ్, తాళ్లూరి శ్రీనివాసరావు, సింగ్ నగర్ డివిజన్ అధ్యక్షులు కోటేశ్వరరావు కార్యదర్శి జయప్రకాష్, కోశాధికారి రాధాకృష్ణ,, శ్రీనివాస్ రెడ్డి గుండె స్లీవ, మధుసూదన్ రెడ్డి , కోటేశ్వరరావు పాఠశాల కరస్పాండెంట్ షేక్ జాకీర సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యం రాష్ట్ర కమిటీని ఘనంగా దృశ్యాలువాలతో సత్కరించింది.

# శ్రీశైలం, దర్శిలను మార్కాపురం జిల్లాలో కలపాలి..
## వైసీపీ మండల కన్వీనర్ దోమ కాల వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 పుల్లలచెరువు.

శ్రీశైలం,దర్శి లను మార్కాపురం జిల్లాలో కలపాలని వైసీపీ మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మార్కాపురానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న దర్శి ని మార్కాపురం లో చేర్చకుండా ప్రకాశం జిల్లా లో చేర్చడం అన్యాయమన్నారు.

అదే విధంగా మార్కాపురం నుండి శ్రీశైలం కు 60 కిలోమీటర్లుఉందని,అందువల్లశ్రీశైలంనుమార్కాపురం జిల్లాలో చేర్చాలన్నారు.మార్కాపురం జిల్లా లో వనరులు లేకుండా,నాలుగు నియోజకవర్గాలతో జిల్లానుప్రకటించడం అన్యాయమన్నారు.

దర్శి,శ్రీశైలం పట్టణాలను మార్కాపురం లో విలీనం చేయకపోవడంపట్ల వైఎస్సార్ సీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తుందన్నారు.అంతేగాక మార్కాపురం నుండి దొనకొండ కు కేవలం 30 కిలోమీటర్లే ఉందని ,కానీ దొనకొండ ను ప్రకాశం జిల్లాలో వుండదంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం లోనే కలపాలని ఆయన డిమాండ్ చేశారు.మార్కాపురం ను జిల్లాగా చేసి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని వెనుకబడిన జిల్లా మార్కాపురం గానే ఏర్పాటు చేయడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు.గతంలో త్రిపురాంతకం,పుల్లల చేరువులోని పంచాయతీలు 2008 వరకు దర్శి నియోజకవర్గం లో ఉండేవని,అనంతరం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఏర్పడిందన్నారు.దర్శి నియోజకవర్గంలో భూములు,పరిశ్రమలు అధికంగా ఉన్నాయని,వీటి



ద్వారా ఆదాయం వచ్చే అవకాశముందని యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ఈ డిమాండ్ ను ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు.మార్కాపురం జిల్లాలోనిఎర్రగొండపాలెం,మార్కాపురం,గిద్దలూరు,కనిగిరిఆదాయవనరులులేనినియోజకవర్గాలన్నారు.దర్శి నియోజకవర్గాన్ని కూడా మార్కాపురం జిల్లాలో చేర్చాలని ఆయన డిమాంచేశారు.

# విజయవాడ లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశం..

- సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన కార్మిక శాఖమంత్రి సుభాష్, ఎంపి చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా..
- నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్న సమావేశం..
- అధ్యక్షులుగా ఏచూరి శివ, ప్రధాన కార్యదర్శిగా రామచంద్రరావు ఏకగ్రీవ ఎన్నిక..






జనసముద్రంన్యూస్, విజయవాడ, నవంబర్28

రాష్ట్రంలోజర్నలిస్ట్లసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎపియూడబ్ల్యూజే అనుబంధ సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు హాజరయ్యారు.

వివిధ అంశాలపై విస్తృత స్దాయి సమావేశంలో జర్నలిస్టులు చర్చించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నికున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఏచూరి శివ(బిగ్ టివి) ఎన్నికైతే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశాఖజిల్లాకుచెందినరామచంద్రరావుఎన్నికయ్యారు.

ఈ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, విజయవాడ ఎంపి కేసినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమా ముఖ్య అతిధిదులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు త్వరలోనే అంద జేస్తామన్నారు. ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నజర్నలిస్టులనుప్రత్యేకంగాఅభినందించారు . రాష్ట్ర అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. విస్తృత స్థాయి సమావేశంలో సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఇండియన్ జర్నలిస్ట్ ఉమెన్స్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రటరీ డి సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐవి.సుబ్బారావు,ఏపీయూడబ్ల్యూజే ప్రధానకార్యదర్శి కె. జయరాజ్, ఏపీడబ్ల్యూజే సీనియర్ నాయకులు చందు జనార్ధన్ జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం ఏపీయూడబ్ల్యూజే అని ప్రతి ఏటా సభ్యత్వం కూడా పెరుగుతుందన్నారు. ఇప్పటికే 12వేల పైనే సభ్యత్వం కలిగిన అతిపెద్ద సంఘంగా ఏపీయూడబ్ల్యూజే ఉందని, ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా గతం కంటే కూడా సభ్యుల సంఖ్య పెరుగుతుందని సభ్యులకు వృతిపరమైన అంశాలపై వచ్చిన సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు సభ్యులకు సంఘం అండగా ఉందనే భరోసా ఇవ్వడమే సంఘం పెరగడానికి కారణమన్నారు. ప్రజలకు నిత్యం వార్తలను అందించడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో జర్నలిస్టులు తమ వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

# మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

జనసముద్రం న్యూస్ నవంబర్ 28
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.

గోపాలపురం మండలం వెళ్ళ చింతలగూడెం పంచాయితీ పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మల్టీ పర్పస్కమ్యూనిటీహాల్ను శుక్రవారం ప్రారంభించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఈ కార్యక్రమంలో గోపాలపురం మండల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నల్లజర్ల లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.
అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సొసైటీ చైర్మన్.

జనసముద్రం న్యూస్ నవంబర్ 28
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల .

ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు డొక్కా బజారు కుమారుడు వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొయ్యలమూడి వెంకట సరిత



రామ్మోహన్రావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్,కూరపాటి రమేష్, బొట్ల సాయి తదితరులున్నారు.

# రైతన్నా మీకోసం'లో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 28

చింతలపూడి నియోజకవర్గంలో సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14వేలు, పీఎం కిసాన్ పథకంకిందప్రభుత్వం రూ. 6వేలు మొత్తం సంవత్సరానికి రూ. 20వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పర్యటించారు ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు అనంతరం పంట పొలాలతో పాటు ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మంజూరు చేసిన అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయంలో పంచ సూత్రాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. నీటి భద్రతతో సమర్ధవంతమైన నీటి నిర్వహణ బిందు సేద్యానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. మార్కెట్లో దేనికి డిమాండ్ ఉందో, ఏ పంట వేస్తే ఎక్కువ ధర వస్తుందో ఆ పంటల సాగుకు ప్రోత్సాహం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భూసార పరీక్షల ద్వారా సాగులో విప్లవం, పండించిన పంటకు అదనపు విలువలు జోడించి లాభాలను పెంచడం, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పంచ సూత్రాలను రైతులకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలను ఇప్పటివరకు ఎన్నో అందించామని త్వరలో ఇంకా అందించబోతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ల నాగేశ్వరావు కు జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయం

జనసముద్రంన్యూస్, మాచర్ల పల్నాడు జిల్లా, నవంబర్ 28:

ఫోటో పత్రికా ఎడిటర్, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్ల నాగేశ్వరరావు కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరావు,వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డ్ (ఒడిశా) భువనేశ్వర్ లో నాగేశ్వరావు జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో శుక్రవారం పుట్ల నాగేశ్వరరావు ను శాలువా, మెమెంటోలతో వాసవిక్లబ్ సభ్యులు



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నాగేశ్వరావు జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు లభించినట్లు అయిందన్నారు. ఈ అవార్డుతో నాగేశ్వరరావు కు మరింత భాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవార్డులు పొందాలని కోరారు. ఏరంగంలో నైనా కష్టపడితేనే గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నాగేశ్వరావు పేపర్ బాయ్ స్థాయి నుండి ఫోటో జర్నలిస్ట్ స్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరువీధుల వెంకట నాగేశ్వరావు, సభ్యులు పందిరి శ్రీనివాసరావు, బచ్చు రాజ్ కుమార్, పందిరి నరసింహారావు, బత్తుల వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న నీకోసం కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేఫీ నాయక్



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ నవంబర్ 28

లక్కీరెడ్డి పల్లె పల్లె టౌన్ నందు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యస్ ఎం డి షఫీ నాయక్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు మల్లెపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలుపుతూ రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని సబ్సిడీ విత్తనాలను ఎరువులను ఉపయోగించుకొని రైతుల పంటలు పండించుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి కార్యక్రమం

జనసముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 28:

మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో నియోజకవర్గ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వడ్డెర(బీసీ) సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జింకల నాగేశ్వర యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ బృంగా రమణ, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి షేక్ బాదన భాయ్, మాచర్ల పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిచ్చయ్య గౌడ్ తదితర బీసీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## నేలలో నిల్వ ఉన్న నీటిలోనే దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం: మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య

### దోమల నివారణకు నిల్వ ఉన్న నీటిలో, కుంటలలో ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమం నిర్వహణ



**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 28**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల సబ్ యూనిట్ పరిధిలోని రాయవరం గ్రామంలో మాచర్ల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఫ్రైడే డ్రైడే జరిగింది. నేలలో నిల్వ ఉన్న నీటిలో,కుంటలలో ఆయిల్ బాల్స్ వేయటం జరిగిందని, నిల్వ ఉన్న నీటిలో దోమలు పెరుగుతాయని వాటి వలన డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వ్యాధులు వస్తాయని సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.మురళి ధర్ మాట్లాడుతూ, ఆయిల్ బాల్స్ వేయటం వల్ల నీటిపై తెట్టలాగా కట్టడం వల్ల దోమల లార్వా కి ఆక్సిజన్ అందక చనిపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భూలక్ష్మి, ఏఎన్ఎం ప్రసన్న, ఆశా వర్కర్లు జయ, శాంత కుమారి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పురుషోత్తమరెడ్డి జన్మదిన వేడుకలు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, నవంబర్:28**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ప్రముఖ పారిశ్రామి కవేత్త,సబ్బేళ్ళ బుల్లియ రెడ్డి ఫీలింగ్ స్టేషన్అధినేత, హైస్కూల్ నిర్మాణకర్త,ఆంధ్రాషిర్డీసాయిమందిర్ రూపకర్త సబ్బేళ్ళ పురుషోత్తమరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామంలో నాయకులు, పెద్దలు,యువత పెద్దఎత్తున హాజరయ్యారు.వైస్సార్సీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి,స్థానికఎంపిటిసి-1సబ్బేళ్ళను జాతావీరరాఘవరెడ్డి, కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు)



ఆయనను శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవీన్ కుమార్ కాళహస్తి నియామకం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట, నవంబర్ 28**

విజయవాడ పట్టణంలో గల ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య(రాజ్యసభ అధ్యక్షులు), ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాళహస్తి నవీన్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నవీన్ కుమార్ నియామక పత్రాన్ని రాష్ట్ర ఇన్చార్జి యలగాల నూకానమ్మ చేతుల మీదగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంగా ఇచ్చిన ఈ పదవిని జిల్లా వ్యాప్తంగా పర్యటించి బీసీలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి ఆ సమస్య పరిష్కరించే విధంగా తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాళహస్తి నవీన్ కుమార్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మాదాసు పృథ్వీరాజ్ సాయి, కాళహస్తి రాజేష్ కుమార్ మరికొంతమంది బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది..

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వసంతోత్సవం.





**జనసముద్రం న్యూస్ నవంబర్ 28**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి సందర్భంగా నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం వసంతోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లను తొళక్క వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు. అనంతరం వసంతాలను మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి సమర్పించి భక్తులకు అందజేశారు. క్షేత్ర పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమగ్రామోత్సవాన్నిఅత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు భక్తులపై వసంతాన్ని తిలకించారు.

రాత్రి ధ్వజ అవరోహణ నిర్వహించారు. దీనితో ఉత్సవాలు ముగిశాయి.ధ్వజఅవరోహణఅనేదిఉత్సవాలు ప్రారంభంలో ఎగరవేసిన జెండాను ధ్వజాన్ని దించడం దీని ద్వారా ఉత్సవాలు ముగుస్తాయని అర్చకులు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన సర్పంచ్ అభ్యర్థి



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం కురిక్యాల సర్పంచ్ స్థానానికి కడారి రేణుక కనకయ్య తమ నామినేషన్ను దాఖలు చేశారు. గ్రామస్తుల సమక్షంలో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా గ్రామంలో పోటీలో ఉంటున్నట్లు రేణుక తెలిపారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. తనకు మద్దతు తెలుపుతున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోకవరంలో ప్రజాదర్బార్ కు విశేష స్పందన.







**గోకవరం. జన సముద్రం న్యూస్ నవంబర్ 28.**

ప్రజా సమస్యలు పరిష్కరించడానికే కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్లు నిర్వహిస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తెలిపారు. గోకవరంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్కార్యక్రమానికివిశేషస్పందనలభించింది. ప్రజలు హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. అందరి సమస్యలు ఓపికగా వింటూ ఎమ్మెల్యే వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకుతానుఎప్పుడుముందుంటానన్నారు. ప్రజా దర్బార్ వేదికను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అధికారులుప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 720 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజ సమస్యలపైప్రజాదర్బార్నిర్వహిస్తామనిఈకార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర టీం ద్వారా నియమించి ఎప్పటికప్పుడు జగ్గంపేట నియోజవర్గ సమస్యలు ప్రభుత్వానికి నివేదిక ఇస్తారనన్నారు.

ఈకార్యక్రమంలోఅడపాభరత్,ఎస్వీఎస్ అప్పలరాజు, ఉంగరాలరాము,గాజింగంసత్తిబాబు,పిల్లాచంటిబాలబు,కన్నబాబు,గునిపేభరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు మంజూరు చేయాలి

### ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే నెహ్రూకు వైఎస్సార్ సీపీ నాయకులు వినతి

**గోకవరం. జనసముద్రం న్యూస్ నవంబర్ 28.**

గోకవరం పంచాయతీ పరిధిలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతి పత్రం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యాలయంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు అధ్యక్షతన పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దాసరి చినబాబు, పంచాయతీ రాజ్విభాగం కార్యదర్శి సుంకర వీరబాబులు పార్టీ శ్రేణులతో కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022లో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన 1600 మందికి ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయన్నారు. వీరిలో 680 మందికి



తంటికొండకు వెళ్లే మార్గంలో పట్టాలు మంజూరు చేశారన్నారు. మిగిలిన వారికి ఇప్పటి వరకు స్థలాలు మంజూరు చేయలేదన్నారు. దీనిపై స్పందించి అర్హులను గుర్తించి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే గోకవరంలో ఠాణాసెంటర్లో బ్రిటీష కాలం నాటి ఇరకు వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మించాలని కోరారు.

గత ప్రభుత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశాయన్నారు. కొన్ని అనివార్య కారణాలతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభంకాలేదన్నారు. దీనివలన ప్రతి నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం వంతెన శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్నందున తక్షణమే వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

అలాగే గ్రామంలో గ్రంథాలయానికి భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈకార్యక్రమంలో విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు కోసిన అరుణ్కుమార్, నందూరి బుజ్జి, ఇనకోటి దివాణం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన బిజెపి(కూటమి) సర్పంచ్ అభ్యర్థిగా హరిచంద్ర నాయక్ ఎంపిక శనివారం నామినేషన్ వేస్తారు

**జనసముద్రం న్యూస్ నవంబర్ 28**
**బ్యూరో చీప్.టెంపుల్ టౌన్ భద్రాచలం**

డిసెంబర్ 11న జరగనున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో భద్రాచలం పంచాయతీ కూటమి అభ్యర్థిగా శ్రీ హరిచంద్ర నాయక్ గారిని బీజేపీ ప్రకటించింది.

ఈ నిర్ణయాన్ని టీడీపీ, జనసేన పార్టీలు కూడా సమర్థించడంతో మూడు పార్టీల సంయుక్త అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసినట్లు నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా మూడు పార్టీల నాయకులు హరిచంద్ర నాయక్ గారిని అభినందించారు. అలాగే రేపు ఉదయం 10.30 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై, జూనియర్ కాలేజ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎండీఓ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నుండి జిల్లా అధ్యక్షులు



బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, పసుమర్తి సతీష్, ముత్యాల శ్రీనివాస్, టీడీపీ నుండి కొడాలి శ్రీనివాసరావు, కుంచాల రాజారామ్, కోనేరు రాము, చిట్టిబాబు, కంభంపాటి సురేష్, జనసేన పార్టీ నుండి బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొని అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల సైనిక్ విద్యార్థులు



**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**

తేది: 28.11.2025 రోజున గవర్నమెంట్ హై స్కూల్ (ఓల్డ్), కరీంనగర్ పట్టణంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ సంబురాలు 2025, చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్ క్యాడేట్స్ డి.హర్షిత్, ఎం.అజయ్, ఆర్.సామ్రాట్ డిసెంబర్ 12నుండి 14తేది వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్యాడేట్స్ ను మరియు మెంటర్ టీచర్ అన్నాడి సుధాకర్ రెడ్డిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజాదత్త, ప్రిన్సిపాల్ వి.లింగయ్య, ఎస్విపి శ్రీనివాస్, జెవిపి ప్రమోద్ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## మార్పు బాబురావు గారికి కుటుంబ సభ్యులు శాల్వా పూలమాలలతో ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ నవంబర్ 29**



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి శుక్రవారం నాడు హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల జన్మదిన వేడుకలు జరిగాయి. సమావేశానికి సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్య మాట్లాడుతూ ఉద్యోగుల ఐదు డిఏలు పెండింగ్ లో పెట్టిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలకు కక్ష సాధింపు ధోరణి తగదన్నారు. ఇప్పటికే పిఆర్సి ఇవ్వాల్సిన ప్రభుత్వం అసలు ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు సకాలంలో బకాయిలు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కోర్కెల సాధన కోసం ఉద్యమించాల్సిన దుర్గతి పట్టిందన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇచ్చిన గడువు దాటిన తర్వాత కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోయారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఒక్కసారిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గల మెత్తాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్లు పారేపల్లి గురవయ్య, పందిరి నారాయణరెడ్డి, ఎం బాబురావు, అల్వాల చంద్రయ్య, ఎం జగన్నాథచార్యులను శాలువలు, మెమెంటోళ్లతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు ఎంబి దేవదానం, నారప్ప రాజు వెంకటేశ్వరరావు, కెవిఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, ఎస్ లలిత, ఎల్ వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ముక్క మధు, రామలక్ష్మి కుటుంబ సభ్యులు ఎం సురేష్ బాబు జయంత శ్రేష్ట మరియు బంధువులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram